సమస్యలతో స్వాగతం..

◆ వనపర్తి మున్సిపల్ కమిషనర్ పదవి భాధ్యతలను చేపట్టడానికి అనాసక్తి

◆ సమస్యలతో మున్సిపల్ కమిషనర్‌కు స్వాగతం పలుకుతున్న వనపర్తి మున్సిపాలిటీ

వనపర్తి ప్రతినిధి, ఫిభ్రవరి 17, ప్రభాతవార్త: వనపర్తి జిల్లా ఏర్పాటు నాటికి వనపర్తి పట్టణం మాత్రమే మున్సిపాలిటి గా ఉండేది ఆ తరువాత పెబ్బేర్, కొత్తకోట, ఆత్మకూరు, అమరచింతలను మున్సిపాలిటిగా గత ప్రభుత్వం మార్చింది. మున్సిపాలిటిగా ఏర్పడిన నాటి నుండి నేటి వరకు వనపర్తి మున్సిపాలిటికి కమిషనర్‌గా రావాడానికి చాలా మంది కమిషనర్లు ఆసక్తిని కనబరిచేవారు. నేడు అందుకు విరుద్ధంగా వనపర్తి మున్సిపాలిటికి కమిషనర్ అంటేనే ఆమడదూరంలో ఉండే పరిస్థితి ఏర్పడింది. ఇక్కడి పని చేసిన వారు వనపర్తి మున్సిపాలిటి రాజకీయంపై వచ్చే కమిషనర్లకు వివరించడమా లేక అంత పెద్ద మున్సిపాలిటి పరిధిలో కమిషనర్‌గా విధులు నిర్వహించలేమన్న సందేహాలో ఇలా ఎన్నో కారణాలు చూపుతూ వనపర్తి మున్సిపాలిటికి కమిషనర్‌గా రావాలంటేనే జంకుతున్నారో వారికే తెలియాలి. గ్రామ పంచాయతిగా మొదలుకుని మేజర్ గ్రామ పంచాయతిగా మున్సిపాలిటిగా మారిన వనపర్తికి కమిషనర్ల గండం ఏర్పడడంతో పట్టణం అభివృద్ధి పడకేస్తుందని పట్టణ ప్రజలువాపోతున్నారు.మున్సిపల్ కమిషనర్‌గా పదవి భాధ్యత లను చేపట్టే వరకు కలెక్టర్ ప్రత్యేక అధికారిని లేదా ప్రత్యేక చొరవను తీసుకుంటే అనార్థాలు జరిగే అవకాశాలు ఉండవని అభివృద్ధి సైతం ముందుకుసాగుతుందని పట్టణ ప్రజలు తమ అభిప్రాయా లను వ్యక్తం చేస్తున్నారు.

వనపర్తి మున్సిపల్ కమిషనర్ పదవి బాధ్యతలను చేపట్టడానికి అనాసక్తి

వనపర్తి మున్సిపాలిటికి కమిషనర్ గా పదవి భాధ్యతలు చేపట్టాలంటేనే అధికారులు భయపడుతు న్నారు. ఇటీవల మున్సిపల్ కమిషనర్ల బదిలి ప్రక్రియ కార్యక్రమం జరిగింది. వనపర్తి మున్సి పాలిటి కమిషనర్‌గా పని చేస్తున్న విక్రమసింహారెడ్డి బదిలిల్లో భాగంగా వికారాబాద్ జిల్లా తాండూ ర్ మున్సిపాలిటికి బదిలి అయ్యారు. ఆయన స్థానంలో భాస్కర్ రెడ్డిని వనపర్తి మున్సిపాలిటికి బదిలి చేయగా రద్దు చేసుకుని దేవరకొండకు వెళ్లగా , భాస్కర్‌రెడ్డి స్థానంలో రంగారెడ్డి జల్‌పల్లి మున్సిపాలిటిలో మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్న సుదర్శన్ రావాల్సి ఉండగా ఆయన కూడా రద్దు చేసుకోగా నిరంజన్ గౌడ్, యాదగిరి తెరపైకి రాగా పూర్ణచందర్ కమిషనర్‌గా పదవి భాధ్య తలను చేపట్టనున్నారు. ఇతను కూడా పదవి భాధ్యతలను చేపడుతారా లేక ఇతరుల మాదిరిగా రద్దు చేసుకుంటారా అనే విషయంపై గందరగోళ పరిస్థితి ఏర్పడింది.

సమస్యలతో మున్సిపల్ కమిషనర్‌కు స్వాగతం పలుకుతున్న వనపర్తి మున్సిపాలిటీ

వనపర్తి మున్సిపాలిటికి కమిషనర్‌గా వచ్చే అధికారికి సమస్యలు ఘనంగా స్వాగతం పలుకుతు

వనపర్తి మున్సిపాలిటి కార్యాలయం

న్నాయి. పట్టణంలో ప్రధానంగా రహదారి విస్తరణలో మిగిలిపోయిన పనులు, సకాలంలో వసూ లు కాని ఆస్థి పన్నులు, నల్లా పన్నులు ఇలా పలు సమస్యలకు అడ్డాగా వనపర్తి మున్సిపాలిటి మారింది. జిల్లా కేంద్రం కావడం అధికారులు అందరు అందుబాటులో ఉండడం సమస్యలు అధికంగా ఉండడం వల్ల వనపర్తి మున్సిపాలిటికి రావడానికి పెద్దగా ఆసక్తిని చూపడం లేదని విమర్శలు బాహాటంగా వినిపిస్తున్నాయి.

కమిషనర్ లేకపోవడంతో పర్యవేక్షణ కరువు

వనపర్తి మున్సిపాలిటి కమిషనర్ లేకపోవడంతో సిబ్బంది అడిగేవారు లేకుండా పోయారు. ఇష్టమున్న సమయానికి రావడం వెళ్లడం వంటివి జరుగుతున్నాయని కమిషనర్ ఉన్న సమయంలోనే పనులు జరిగేవి అంతంత మాత్రమని అలాంటి సమయంలో కమిషనర్ లేకపోతే సమస్యల పరిష్కారం ఎలా జరుగుతుందని ప్రజలు విమర్శిస్తున్నారు. వనపర్తి మున్సిపాలిటి పరిధిలో వార్షిక సంవత్సరానికి సంబంధించిన ఆడిట్ నిర్వహిస్తున్నారు. కింది స్థాయి సిబ్బంది ఆడిట్ అధికారులకు ఫైల్స్‌ను అందజేస్తూ ఆడిట్‌ను చేయించడం విశేషం. ఆడిట్ నిర్వహిస్తున్న తరుణంలో , తరువాత ప్రధాన ఫైల్స్ మాయం అయితే ఎవరు భాధ్యతలు వహిస్తారని , ఇటీవల కలెక్టర్ కార్యాలయంలోని ఓ శాఖలో ఫైల్స్ మాయం అయి కేసులు నమోదు అయిన సంఘటనలను సైతం గుర్తు చేసుకుంటూ ప్రజలు పెదవిని విరిస్తున్నారు.

మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

రెవెన్యూ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

■ మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ జి. రవినాయక్

మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త : రెవెన్యూ అధికారులు రెవెన్యూ అంశాలకు సంబంధించి వారి పరిధిలో ఉన్న అన్ని రకాల దరఖాస్తులు పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ జి. రవినాయక్ ఆదేశించారు. శనివారం ఆయన తన ఛాంబర్ నుండి జిల్లాలోని అందరు తహసిల్దార్లు, రెవెన్యూ అధికారులతో వెబ్ ఎక్స్ విడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. స్వీకరించిన అన్ని రకాల ఫిర్యాదులను పరిష్కరించి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. మీ సేవ ద్వారా వచ్చిన దరఖాస్తులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని చెప్పారు. ఓటరు జాబితా ప్రత్యేక సవరణలో భాగంగా జాబితాలో ఉన్న డబుల్ ఓటర్లు, చనిపోయిన ఓటర్లు వయసు తప్పుగా ఉన్న వాటిని పరిశీలించి సరి చేయాలని చెప్పారు. మహబూబ్‌నగర్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ పరిధిలో ఉన్న లే ఔట్లన్నింటికి నాన్ అగ్రికల్చర్ పరిధిలో ఉన్నాయో లేదో తనిఖీ చేయాలని ఆదేశించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిష్కరించి నివేదిక ఇవ్వాలని తెలిపారు. ఈ విడియో కాన్ఫరెన్స్‌కు రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్. మోహన్‌రావు, డిఆర్ఓ రవికుమార్, కలెక్టరేట్ ఏఓ శంకర్, వివిధ విభాగాల సూపరింటెండెంట్‌లు హాజరయ్యారు.

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ జి. రవినాయక్

తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

తహసీల్దార్‌తో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

నారాయణపేట ప్రతినిధి,ఫిబ్రవరి 17 ప్రభాతవార్త: అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్‌తో కలసి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష శనివారం కొత్తపల్లి తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా శనివారం కార్యాలయంలో ఎన్ని రిజిస్ట్రేషన్‌లు వచ్చాయి? ఇసుక కోసం ఎన్ని అనుమతులు ఇచ్చారనే విషయాన్ని తహసిల్దార్‌ను అడిగి తెలుసుకున్నారు. అనుమతులు లేనిది ఇసుకను తరలించకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తహసిల్దార్‌ను ఆదేశించారు. అలాగే కార్యాలయంలో పనిచేసే సిబ్బంది వివరాలతో పాటు వారు ఏఏ విధులు నిర్వర్తిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు.

గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఉపాధ్యాయుల అంతర్గత పోరు

విద్యార్థి ఆత్మహత్యాయత్నంపై విచారణ లోకల్ బాడీ అడిషనల్ కలెక్టర్

ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న అడిషనల్ కలెక్టర్

ఖిల్లాఘనాపురం,ఫిబ్రవరి 17,ప్రభాతవార్త: మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో గత కొంతకాలంగా ప్రధానోపాధ్యాయురాలు ఉపాధ్యాయుల మధ్య అంతర్గత పోరు నడుస్తోంది ఈ విషయం కాస్త కలెక్టర్‌దృష్టికి వెళ్ళింది పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉపాధ్యాయులకు సరిగ్గా వేతనాలు ఇవ్వడం లేదని ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుల మధ్య పోరు తారాస్థాయికి చేరింది ఇదిలా ఉండగా ఈ నెల 8వ తేదీన ఆశ్రమ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థి దామోదర్ ఉపాధ్యాయులు తిట్టారని హాస్టల్ గదిలో ఉన్న ఫ్యానుకు ఊరేసుకొని ఆత్మహత్య ప్రయత్నం చేశాడు ఫ్యాన్ కొండి ఊడిపోవడంతో ప్రాణాలతో బ్రితికి బయటపడ్డారు.ఈ విషయమై శనివారం జిల్లా లోకల్ బాడీ అడిషనల్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ఆశ్రమ పాఠశాలను సందర్శించి విచారణ చేపట్టారు.పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేయాలని విద్యార్థుల చదువు పై దృష్టి సారించి మంచి ఫలితాలు రాబటడానికి అందరూ కృషి చేయాలన్నారు.ప్రభుత్వ కార్యాలయాల వద్దకు పనుల పై వచ్చే వారికి న్యాయమైన సేవలు అందించాలి ప్రభుత్వ కార్యాలయం దగ్గరకు తమ పనుల కోసం వచ్చే వారికి అధికారులు అందుబాటులో ఉంటూ న్యాయమైన సేవలు అందించాలని అడిషనల్ కలెక్టర్ సూచించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తహసిల్దార్ కార్యాలయానికి పనులపై వచ్చే వారి దగ్గర ఎలాంటి రుసుము వసూలు చేయవద్దని డబ్బులు వసూలు చేస్తున్నాట్లు తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు చేపడతామని హెచ్చరించారు.కార్యాలయంలోని రికార్డులను పరిశీలించారు.అనంతరం గ్రంథాలయమును పరిశీలించి పాఠకులకు అన్ని రకాల దినపత్రికలు పుస్తకాలు అందుబాటులో ఉంచాలని నిర్వాహకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ పాండు నాయక్ డిప్యూటీ తాసిల్దార్ పరమేష్ ఎంఈఓ,ఉషారాణి ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

తెలంగాణ జాతిపిత కెసిఆర్

● జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్ కొడుగల్ యాదయ్య

జడ్చర్ల,ఫిబ్రవరి 17 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రదాత, అపర భగీరథుడు, తెలంగాణ రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు జన్మదిన వేడుకలను జడ్చర్లలో ఘనంగా నిర్వహించినట్లు జడ్పీ వైస్‌ఛైర్మన్ కోడుగల్ యాదయ్య తెలిపారు. శనివారం జడ్చర్లలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కేక్ కట్‌చేసి అనంరం జడ్చర్ల ప్రభుత్వ కొత్త దవాఖానాలో పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంగీత నాటక అకాడమి మాజీ ఛైర్మన్ కొత్త బాద్మి శివకుమార్, కౌన్సిలర్లు కోట్ల ప్రశాంత్‌రెడ్డి, రమేష్, రఘురాములు, లత, సతీష్, చైతన్య, పార్టీ అధ్యక్షుడు రఘుపతిరెడ్డి, మురళి, ఇంతియాజ్‌ఖాన్, జంగయ్య, ఇటేశ్రీను, హఫీజ్, నాగిరెడ్డి, వీరేష్, బాలు పాల్గొన్నారు.

ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలి

● పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలి : గద్వాల జిల్లా కలెక్టర్ సంతోష్

గద్వాల ప్రతినిధి ఫిబ్రవరి 17 ప్రభాతవార్త: ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా ఈనెల 28 నుండి మార్చి 19 వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పరీక్షలను ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ అధికారులకు కోరారు. శనివారం ఐడిఓసి కాన్ఫరెన్సు హాల్ నందు ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహణపై సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 14 పరీక్ష కేంద్రాలలో మొదటి సంవత్సరం 3990 మంది, రెండవ సంవత్సరం 4575 మంది విద్యార్థిని విద్యార్థులు మొత్తం 8567 మంది పరీక్షలకు హాజరవుతున్నట్లు వెల్లడించారు. పరీక్షలు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించ నున్నట్లు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రతి పరీక్ష కేంద్రం వద్ద పోలీసు బందో బస్తు ఏర్పాటు చేయాలని, పరీక్ష సమయానికి విద్యార్థిని విద్యార్థులు 8.30గంటలకు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని,ఒక నిమిషం ఆలస్యం అయిన పరీక్ష కేంద్రానికి అనుమతి ఉండదని తెలిపారు. గ్రామాల నుండి విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవడానికి వీలుగా ఆర్‌టిసి అధికారులు ప్రత్యేక బస్సు లను 7 గంటలకు అందుబాటులో ఉండాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని, పరీక్ష కేంద్రానికి సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పరీక్ష సమయంలో విద్యార్థులు మాల్ ప్రాక్టీస్ చేసినచో చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరు గుతుందని, పట్టుబడే విద్యార్థులకు రానున్న పరీక్షలో అనర్హులవుతారని తెలిపారు. విద్యార్థులకు పరీక్ష కేంద్రాల వద్ద హాల్ టిక్కెట్ లలో ఏదైనా సమస్య ఉంటే విద్యార్థులకు సహకరించేందుకు హెల్ప్‌లైన్ సెంటర్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పరీక్షా సమయంలో విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా నిరంత రంగా విద్యుత్‌ను సరఫరా చేయాలని విద్యుత్ శాఖ అధికారులను సూచించారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు, హెల్త్ కిట్లను అందుబాటులో ఉంచాలని తెలిపారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఎలాంటి పొర పాట్లకు తావివ్వకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ చంద్రకళ, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి హృదయ రాజు, ఇంచార్జి డిఈఓ ఇందిర, ఆర్‌టిసిడిఎం మంజుల, డిప్యూటీ డిఎంహెచ్ఓ సిద్దప్ప, పోలీసు శాఖ విద్యుత్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ సంతోష్, పాల్గొన్న అధికారులు

ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలి

రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం
రిపేరేలో ఉన్న ఈవియంలను ఈసిఐయల్‌కు తరలింపు
వనపర్తి కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

వనవర్తి ప్రతినిధి ఫిబ్రవరి 17 ప్రభాతవార్త: జిల్లాలో ఎన్నికలు పాందర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. స్పెషల్ సమ్మరీ రివిజన్‌లో భాగంగా శనివారం ఉదయం కలెక్టరేట్ కాన్ఫరెన్సు హాల్లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇప్పటి వరకు తప్పులు లేని ఓటరు జాబితా రూపోందించుట, ఓటరు అవగాహన , పోలీంగన స్టేషన్‌ల పేర్ల మార్పు వంటి అంశాలపై తీసుకున్న చర్యలను రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు. తుది ఓటరు జాబితా వచ్చినప్పటికిని డబులన ఓటరు, మరణించిన వారి పేర్లు తొలగించడం వంటి వాటిపై దృష్టి పెట్టినట్లు తెలిపారు. పొలిటికల్ పార్టీల ప్రతినిధుల దృష్టిలో ఇంకా ఏమైనా అంశాలు లేదా ఫిర్యాదులు ఉంటే చెప్పాలని కలెక్టర్ సూచించారు. ఓటరు జాబితా రూపకల్పన, పోలింగ్ స్టేషన్ల ఏర్పాటు వంటి అంశాల్లో ఎలాంటి సందేహాలు, ఫిర్యాదులు లేవని రాజకీయ పార్టీల ప్రతినిధులు సంతృప్తిని వ్యక్తం చేశారు. ఓటరు జాబితా మున్సిపాలిటీ, మండలాల వారీగా వేరు చేసి ఇవ్వాలని కలెక్టర్‌ను కోరారు. ఇందుకు

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

చర్యలు తీసుకుంటామని కలెక్టర్ బదులిచ్చారు.రిపెరులో ఉన్న ఈవియంలను ఈసిఐ యల్ కు తరలింపు ఉదయం కలెక్టరేట్‌శిక్షణ ఈవియం గోదాం నుండి రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో రిపేరులో ఉన్న 28 బ్యాలెట్ యూనిట్లు, 1 కంట్రోల్ యూనిట్, 12 వివి ప్యాట్‌లను ప్రత్యేక వాహనంలో పోలీస్ భద్రత మధ్య హైదరాబాద్ లోని ఈసిఐఎల్ కంపెనీకి పంపించారు. ఇటీవల జరిగిన మొదటిస్థాయి ఈవియంల పరిశీలనలో వీటికి మరమ్మత్తు అవసరం ఉన్నట్లు గమనించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, ఆర్‌డిఓ పద్మావతి రాజకీయ పార్టీల ప్రతినిధులు బిఆర్ఎస్ నుండి సయ్యద్ జమీల్, ఎంఐఎం నుండి రహీమ్, టిడిపి నుండి కే.శంకర్, బిజెపి నుండి డి.ప్రవీణ్, కాంగ్రెస్ నుండి వేనాచారి, బిఎస్‌పి నుండి వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నిబంధనల ప్రకారం ఉంటేనే.. లే అవుట్లు ఆమోదం

ప్రజలు డిటిసిపి ఆమోదిత లేఅవుట్ ప్లాట్లనే కొనాలి : జిల్లా కలెక్టర్

వనపర్తి ప్రతినిధి,ఫిబ్రవరి 17,ప్రభాతవార్త: ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 105 అనుసరించి అన్ని నిబంధనలు పాటిస్తేనే లే అవుట్‌లు ఆమోదం పొందుతాయని కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ అన్నారు.శనివారం సాయంత్రం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి లే అవుట్ కమిటీ సమావేశం జరిగింది.టిఎస్ బి పాస్ ద్వారా మొత్తం 11 దరఖాస్తులు రాగా వాటిని కమిటీ ద్వారా క్షుణ్ణంగా పరిశీలించటం జరిగింది.11 లో కేవలం రెండు మాత్రమే అన్ని నిబంధనలకు లోబడి ఉన్నందున ఆమోదించి మిగిలిన (9) అవుట్లు నిబంధనల అనుసారం లేవని కమిటీ ద్వారా తిరస్మరణకు గురి అయ్యాయి.రోడ్లు భవనాల శాఖ, పంచాయతీ రాజ్,ఇరిగేషన్,విద్యుత్తు,రెవెన్యూ అధికారులతో కూడిన కమిటీలో నిబంధనల ప్రకారం ఎలాంటి సౌకర్యాలు లేఅవుట్లో ఉన్నాయె పరిశీలించటం జరిగింది.నిబంధనల ప్రకారం అంతర రోడ్లు,గ్రీనరీ,మొక్కలు,ఎరెన్యూ ప్లాంటేషన్,ఓవర్ హెడ్ ట్యాంకులు,విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్,డ్రైన్,సెప్టిక్ ట్యాంక్,మాస్టర్ ప్లాన్, అప్రోచ్ రోడ్డు తదితర మొత్తం 18రకాల సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయో లేవో పరిశీలించి రెండింటికీ మాత్రమే కమిటీ ఆమోదం పొందినవి.

ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ ప్రజలు డి.టి.సి.పి ద్వారా ఆమోదం పొందిన లే అవుట్లలోనే ప్లాట్లు కొనా లని,అక్రమ లే అవుట్ లు కచ్చా లే అవుట్ లలో ప్లాట్లు కొని సమ స్యలు కొనితెచ్చుకోవద్దని సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ అదనపు కలెక్టర్ రెవెన్యూ యం.నగేష్,ఈ ఈ పంచాయతీ రాజ్ మల్లయ్య,ఇరిగేషన్ శాఖ నుండి మధుసూధన్,విద్యుత్ శాఖ నుండి నరేంద్ర కుమార్ రోడ్లు భవనాలు శాఖ నుండి దేశ్యా,మున్సిపల్ కమిషనర్ విజయ్ భాస్కర్,తహసిల్దార్ యాదగిరి,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అధైర్యపడొద్దు అండగా ఉంటా : ఎమ్మెల్యే మేఘారెడ్డి

రేవల్లి ఫిబ్రవరి 17 ప్రభాతవార్త: ఏదుల మండలానికి ఓ వ్యక్తి చెందిన రోడ్డు ప్రమాదంలో గాయపడి నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందు తున్న ఏదుల యంపిటిసి నరేందర్‌ను వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి శనివారం పరామర్శించి ప్రమాదానికిగల కారణాలు తెలుసుకున్నారు. ఆసుపత్రిలో మెరుగైన చికిత్స అందించేందుకు ఆయ న ఆసుపత్రి వర్గాలతో మాట్లాడారు. మెరుగైన వైద్యం అందిం చాలని అందుకు సంబంధించిన ఆర్థిక పరమైన ఇబ్బందిలేమున్నా తాను అండగా ఉంటానని కుటుంబానికి భరోసా కల్పించారు. మెరుగైన వైద్యం అందించాలని అందుకు సంబంధించిన ఆర్థిక ఆసుపత్రి వెలుపల కుటుంబసభ్యులతో మాట్లాడిన ఆయన ఆసుపత్రిలో చికిత్స పరమైన సమస్యలు ఏమున్న తన దృష్టికి తీసుకురావాలని తమ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని ఆయన కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు.

ప్రాజెక్టులను కేఆర్ఎంబికి అప్పజెప్పం

- పాలమూరు ప్రాజెక్టు నుంచి ఒక్క ఎకరాకూ నీళ్లివ్వలే
- కాంగ్రెస్ హయాంలో ఒక్క ప్రాజెక్టు కుంగలే..
- మూడేండ్లకే కాళేశ్వరానికి పగుళ్లు
- ధరణి పేరతో బీఆర్ఎస్ భూదోపిడీ
- త్వరలో మరో రెండు గ్యారంటీలు
- మహిళలకు వడ్డీలేని రుణాలు
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క
- జడ్చర్లలో పాలమూరు న్యాయ యాత్ర కార్నర్ మీటింగ్

మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 17, ప్రభాతవార్తః కృష్ణా పరివాహక ప్రాజెక్టులనుఎట్టి పరిస్థితిలో కేఆర్ఎంబీకి అప్పజెప్పమని, నీటి వాటాకు కోట్లాడుతామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మండల కేంద్రంలోని నేతాజీచౌరస్తాలో సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడు చల్లా వంశీ చంద్‌రెడ్డి చేపట్టిన పాలమూరు న్యాయ యాత్ర కార్నర్ మీటింగ్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈఈసందర్భంగా మాట్లాడుతూ పదేండ్లబీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలసొమ్మును వృథా చేసిందని, అన్ని డబ్బులను కేవలం కాళేశ్వరం ప్రాజెక్టుకు ఖర్చు చేశారని అదితీరా కుంగిపోయిందని దుయ్యబట్టారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వాదా కనీసం ఒక్క ఎకరా పొలానికి కూడా నీళ్లివ్వలేదని చెప్పారు. కాంగ్రెస్ హయాంలో నిర్మించిన శ్రీశైలం, నాగార్జునసాగర్, ఎస్ఆర్ఎస్పీ, కడెంలాంటి ఎన్నో ప్రాజెక్టులను నిర్మించి దశాబ్దాలు గడుస్తున్నా నేటికి చెక్కు చెదరలే దని, కానీ బీఆర్ఎస్ హయాంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కాళ్వేరం ప్రాజెక్టు, మేడిగడ్డ, సుందిల్ల కేవలం మూడేండ్లకే కుంగి పోవడం ఏంటని ప్రశ్నించారు. కేంద్ర డ్యాం సేఫ్టీ అధికారులు ప్రాజెక్టులో నీళ్లని తోడేయాలనిలేదంటే మరింత ఇబ్బంది అవుతుం దని చెబుతున్నారని పేర్కొన్నారు.రాయలసీమ లిఫ్ట్‌పెట్టి ఆంధ్రాప్రభుత్వంవందల టీఎంసీల అక్రమంగా తీసుకుంటున్నా కేసీఆర్ కనీసంనోరు మెద పలేదని చెప్పారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడే నాటికి 40వేల కోట్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. గత ప్రభుత్వం ధరణి పేరుతో పేదల భూములను దోచుకుందని తాను గతంలో ఆదిలాబాద్ నుంచి ఖమ్మంవరకు చేపట్టిన పాద యాత్రలో ఈవిషయాలువెలుగులోకి వచ్చాయని పేర్కొన్నారు. ఇంది రమ్మ హయాంలో పేదల కు ఇచ్చిన భూములను తిరిగి పేదలకే అప్పజెబుతామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం ఏర్పడ్డప్పుడే రెండు హామీలు అమలు చేశా మని, త్వరలనే మరోరెండు హామీలు అమలుచేస్తామన్నారు.ఆరుగ్యారంటీలను తప్పకఅమలు చేస్తామ న్నారు. ఆర్టీసీలో ఇప్పటివరకు 16.50 కోట్ల మంది మహిళలు ఉచింతంగా ప్రయాణం సాగించారని వెల్లడించారు. ఉద్యోగులకు మొదటి వారంలోనే జీతాలు ఇస్తున్నా మన్నారు. దేశ సంపదలను పేదలకు పంచాలనే ఉద్దేశంలో రాహుల్ గాంధీ జోడో యాత్ర చేపట్టారనిగుర్తుచేశారు.మోడీ మళ్లీ వస్తే దేశ సంపదను అంబానీ, ఆదానికి కట్టబెడుతారని విమర్శించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలను ఆశామాశీగా తీసుకోవద్దని -మిగతా 3లో..

ఎమ్మెల్యే జీఎంఆర్‌పై ఆరోపణ చేస్తే సమాజం ఊరుకోదు

అభస్య పదజలాలు మానుకోండి : కాంగ్రెస్ నాయకులు

ఎమ్మెల్యే జీఎంఆర్‌కు 50 పడకల హాస్పిటల్‌పై కృతజ్ఞతలు

కొత్తకోట,ఫిబ్రవరి 17,ప్రభాతవార్త: రాజకీయ నాయకులకు అసభ్య పదజలాలు వాడడం అప్రజాస్వామికమని ఇలాంటి మాటలు మనుకుంటే మీకు మనుగడ ఉంటుందని కాంగ్రెస్ ఎస్సి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పల్లెపాగు ప్రశాంత్ అన్నారు.శనివారం కొత్తకోట పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.ముందుగా కొత్తకోట పట్టణ కేంద్రంలో 50 పడకల హాస్పిటల్ గురుంచి అసెంబ్లీలో చర్చించిన దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి కొత్తకోట ప్రజల తరపున కాంగ్రెస్ పార్టీ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం వారు మాట్లాడుతూ మా దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి పై లేనిపోని ఆరోపణలు చేస్తే సమాజం ఊరుకోదని ఇది వరకే ఓ సారి బుద్ధి చెప్పారు.మీరు ఇలాగే ప్రవర్తిస్తే పార్లమెంట్,స్థానిక ఎన్నికల్లో మరోసారి తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. కొత్త

సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

కోట పట్టణంలో 30 పడకల హాస్పిటల్‌కు నిధులు తెచ్చి 4,5 రోజుల్లోనే టెండర్లు ఎలా పూర్తి చేస్తారో చెప్పాలని సవాల్ విసిరారు.టెండర్ల ప్రక్రియపై సంబంధిత అధికారులను అడిగితే టెండర్లుపిలవలేదు ప్రాసెస్‌లో ఉందని అధికారులు చెపుతున్నారని అన్నారు.మరో పక్కా బియార్యేస్ నాయకులు టెండర్లు పూర్తి చేశాం అని ప్రగల్భాలు పలకడం మీకు మీరే సాటి అని అన్నారు.గతంలో కొత్తకోట లో 30 పడకల హాస్పిటల్ కు మాజీ మంత్రి హరీష్ రావు శంకుస్థాపన చేసే రోజు ఎలాంటి అనుమతులు,టెండర్లు పూర్తి చేయకుండా ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆ రోజు కాంగ్రెస్ పార్టీ తరపున మేము ధర్నా కూడా చేశామని గుర్తు చేశారు.ఇట్టీవల కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీ చందర్ రెడ్డి చేపట్టిన న్యాయ యాత్రలో భాగంగా కొత్తకోట వచ్చిన రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటగా కొత్తకోటకు 50 పడకల హాస్పిటల్,దేవరకద్ర కు 100 పడకల హాస్పిటల్ మంజూరు చేస్తానని చెప్పిన మాటను గుర్తు చేశారు.అదే దిశలో అసెంబ్లీలో మా ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి కూడా ఈ రెండు విషయాలు ప్రస్తావించారని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా కార్యదర్శులు బోయాజ్,కృష్ణారెడ్డి,కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బిచుపల్లి యాదవ్,పట్టణ అధ్యక్షుడు మెస్త్రి శ్రీను,మండల ప్రధాన కార్యదర్శి ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి,సీనియర్ నాయకులు ధన్వాడ బాలస్వామి,గోకరయ్య,అంజన్న యాదవ్,శ్యాం,శ్రీకాంత్,బొందల ప్రశాంత్,మహేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భూత్పూర్ నూతన మున్సిపల్ కమిషనర్‌గా సురేందర్‌రెడ్డి

భూత్పూర్,ఫిబ్రవరి 17,ప్రభాతవార్త: భూత్పూర్ నూతన మున్సిపల్ కమిషనర్‌గా బి సురేందర్‌రెడ్డి నియమితులయ్యారు.ఇక్కడ కమిషనర్‌గా పని చేసిన నూరుల్ నజీబ్ అమరచింత మున్సిపల్ కమిషనర్‌గా బదిలీపై వెళ్లారు.ప్రస్తుత నూతన మున్సిపల్ కమిషనర్‌గా వచ్చిన సురేందర్‌రెడ్డి నార్సింగి నుంచి భూత్పూర్‌కు బదిలీపై వచ్చారు. నూతనంగా కమిషనర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన సురేందర్‌రెడ్డిని స్థానిక నేతలు, మున్సిపల్ చైర్మన్‌తో పాటు కౌన్సిలర్లు శాలువలు, పూలమా లలతో సత్కరించి స్వాగతం పలికారు.

నూతన కమిషనర్ సురేందర్‌రెడ్డిని శాలువతో సత్కరిస్తున్న మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్

వనపర్తి జిల్లా నూతన డ్రగ్ ఇన్స్పెక్టర్‌గా రష్మీ

వనపర్తి టౌన్ ఫిబ్రవరి17 ప్రభాతవార్త: వనపర్తి జిల్లా నూతన డ్రగ్ ఇన్స్పెక్టరుగా రష్మీ బాధ్యత లు స్వీకరించారు. వనపర్తి మెడికల్ షాప్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో డ్రగ్ ఇన్స్పెక్టర్ రష్మీని ఘనంగా సన్మానించడం జరిగింది. డ్రగన ఇన్స్పె క్టర్ మాట్లాడుతూ ప్రజలకు సౌకర్య వంతంగా ఉండాలని, అన్ని మెడికల్ షాపులు లైసెన్స్‌లు ఉండే విధంగా చూసుకోవాలి. అదే విధంగా తప్పకుండా ప్రభుత్వ నిబంధనలు పాటించాలని వారు తెలియజేశారు.

గావ్ చలో బస్తీ కార్యక్రమంలో పాల్గొన్న వనపర్తి బిజెపి పట్టణ అధ్యక్షులు

వనపర్తి టౌన్ ఫిబ్రవరి 17 ప్రభాతవార్త: గావ్ చలో బస్తీ చలో కార్యక్రమంలో భాగంగా మెట్టు పల్లి గ్రామం 6వ వార్డు రాఘవేందర్ 26వ వార్డు లో విజయ్‌కుమార్ వనపర్తి బిజెపి పట్టణ అధ్య క్షులు బచ్చురాం అన్నా ముఖ్యఅతిథిగా పాల్గొని బచ్చురాము మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దాదాపు ప్రతి ఇంటికి లబ్ధి చేరింది. 10 సంవత్సరాల్లో పేదలకు అందించిన సంక్షేమ పథ కాలు వివరించడం జరింగి. నాగర్‌కర్నూల్ పార్లమెంటు అభ్యర్థి బంగారు శృతి అక్కని గెలిపిం చామని కోరడం జరిగింది. భారతదేశంలో మూడవసారి బిజెపి 400 సీట్ల మెజార్టీలో పార్లమెంటు లోకి బిజెపిని పంపించాలని,కోరడం జరిగింది.50 మంది మహిళలతో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. భారతదేశంలో మహిళలు ప్రజలు సురక్షితంగా ఉండాలంటే పార్లమెంటు అభ్యర్థిని గెల పించాలని కోరడం జరిగింది. రైతులకు మహిళలకు ఎన్నో రకాలుగా వారికి 18 కుల వృత్తుల వారికి పీఎం విశ్వకర్మ కింద మూడు లక్షల రూపాయల వరకు లోన్ ఇవ్వడం జరుగుతుంది.ఈ కార్య క్రమంలోపట్టణ ప్రధానకార్యదర్శి మామిళ్లపల్లి రాయన్నసాగర్,పట్టణ కార్యదర్శి శివ, యువ మోర్చా ఉపాధ్యక్షులు అరవింద్, వనపర్తి బిజెపి జిల్లా కార్యదర్శి చిత్తారి ప్రభాకర్, పాల్గొన్నారు.

పెబ్బేరు ఎంపిడిఓను కలిసిన కాంగ్రెస్ నాయకులు

పెబ్బేరు ఫిబ్రవరి17 ప్రభాతవార్త: పెబ్బేరు మండల అభివృద్ధి నూతన అధికారిగా బాధ్యతలు స్వీకరించిన రవీందర్‌ను శనివారం పెబ్బేరు మండల కాంగ్రెస్ నాయకులు మర్యాద పూర్వ కంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రోజా, విజయలక్ష్మి, కాంగ్రెస్ నాయకులు వనపర్తి జిల్లా ఎస్సి సెల్ మాజీ అధ్యక్షులు గంధం రాజశేఖర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేశ్ సాగర్, మాజీ సర్పంచు సురేందర్‌గౌడ్, శ్రీరంగాపూర్ మండల నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు వీరాస్వామినాయుడు, నరసింహ నాయుడు, రాముడు తదితరులు పాల్గొన్నారు.

నల్ల బ్యాడ్జీలతో నిరసన

పియులో లా, ఇంజనీరింగ్ కళాశాలలను ఏర్పాటు చేయాలని డిమాండ్

మహబూబ్‌నగర్ బ్యూరో,ఫిబ్రవరి 17 ప్రభాత వార్త: పాలమూరు యూనివర్సిటీలో లా ఇంజనీ రింగ్ కళాశాలలను ఏర్పాటు చేయాలని యూని వర్సిటీలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిరస న కార్యక్రమాలు చేపడుతున్నారు. అందులో భాగంగా శనివారం వివిధ విద్యార్థి సంఘాల నాయ కులు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొ న్నారు. విద్యార్థి నాయకులు మాట్లాడుతూ తదుపరి కార్యక్రమాలకు పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొని లా ఇంజనీరింగ్ కళాశాలల సాధనలో భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ, పిడిఎస్యు, ఎస్ఎస్యు, పియు జెఎసి ఇతర సంఘాల విద్యార్థులు పాల్గొన్నారు.

వాసవి సేవా సమితి రాష్ట్ర సభ్యురాలిగా డాక్టర్ దివ్య

వనపర్తి ప్రతినిధి,ఫిబ్రవరి 17,ప్రభాతవార్త : శ్రీవాసవి సేవా సమితి మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి సభ్యురాలిగా డాక్టర్ దివ్య సుధింద్ర ను నియమించినట్లు సంస్థ జాతీయ అధ్యక్షులు పూరి సురేష్ శెట్టి శనివారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు.సేవ గుణం కలిగిన దివ్య గత మూడేళ్లుగా పేదవారికి ఎలాంటి రుసుము తీసుకోకుండా వైద్య సేవలు అందిస్తూ తన వృత్తిలో కూడా సేవాభావాన్ని చాటారు.గతంలో సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన అనేక సేవా కార్యక్రమాలలో తన వంతుగా దివ్య సహాయ సహ కారాలు అందించారన్నారు.భవిష్యత్తులో కూడా సమాజ సేవలో ఆమె పాత్ర కొనసాగాలని సురేష్ శెట్టి అన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ దివ్య సుధింద్ర మాట్లా డుతూ..తనపై నమ్మకంతో అప్పచెప్పిన బాధ్యతను అంకితభావంతో నెరవేరుస్తూ ముందుకు వెళ్లానని నాకు అవకాశం కల్పించిన వాసవి సేవా సమితి చైర్మన్ రాజ్యసభ సభ్యులు టిజి వెంకటేష్,వ్యవస్థాపక అధ్యక్షులు పూరి సురేష్ శెట్టి కృతజ్ఞతలు తెలిపారు.

అదనపు కలెక్టర్ రెవెన్యూగా నగేష్ బాధ్యతలు

వనపర్తి ప్రతినిధి,ఫిబ్రవరి 17,ప్రభాతవార్త: జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ మొహమ్మద్ అసదుల్ల స్థానంలో యం.నగేష్ శనివారం పదవి బాధ్యతలు స్వీకరించారు.అంతకు ముందు జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.

టీఎస్‌పీఎస్సీ ఫలితాల్లో స్టేట్ మొదటి ర్యాంక్ సాధించిన కల్వకుర్తి యువకుడు

కల్వకుర్తి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త: తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఇటీవల విడుదల చేసిన టీపీబీఓ ఉద్యోగ నియామక పరీక్ష ఫలితా ల్లో కల్వకుర్తి పట్టణానికి చెందిన సయ్యద్ సలీ మోద్దిన్ కుమారుడు సయ్యద్ సోహేలొద్దిన్ స్టేట్ మొదటి ర్యాంక్ సాధించారు. సోహెల్ స్టేట్ మొదటి ర్యాంక్ సాధించడంతో శనివారం సలీమో ద్దిన్ నివాసంలో టీపీసీసీ అధికార ప్రతినిధి, జిల్లా జెడ్పీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్ శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ టీపీబీఓ ఫలితాల్లో కల్వకుర్తి పట్టణ యువకుడు స్టేట్ మొదటి ర్యాంక్ సాధించడం అభి నందనీయమన్నారు. చదువుతోనే యువతకు ఉన్నత భవి ష్యత్తు లభిస్తుందని, యువత లక్ష్యాలను ఎంచుకొని ముందుకు సాగాలని ఆయన సూచించారు. తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఉద్యోగ నియామక ఫలితాల్లో కల్వకుర్తి పట్టణానికి చెందిన మైనార్టీ యువకుడు స్టేట్ మొదటి ర్యాంక్ సాధించడం పట్ల పలువురు పట్టణ నాయకులు హర్ష వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి, గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు బానోత్ శంకర్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శివ, నాయకులు రామస్వామి, సంతుయాదవ్, రవీందర్‌రావు, జహంగీర్ తదితరులు ఉన్నారు.

మాజీ సర్పంచ్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే

వెల్దండ, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త: ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన బర్మత్‌పల్లి గ్రామ మాజీ సర్పంచ్ నెంట భీరయ్య హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి శనివారం ఆసు పత్రికి వెళ్లి భీరయ్యను పరామర్శించి కుటుంబ సభ్యులతో మాట్లాడి యోగా క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి భీరయ్య ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని మెరుగైన వైద్య సేవలందించాలన్నారు.

విద్యార్థుల ప్రగతిపై తల్లిదండ్రులు దృష్టి సారించాలి

ఉప్పునుంతల, ఫిబ్రవరి17 ప్రభాతవార్త: మండల కేంద్రమైన ఉప్పు నుంతల ప్రాథమిక బాలుర పాఠశాలలో శనివారం ఉదయం తల్లిండ్రు ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాఠశాల అభివృ ద్ధికి, విద్యార్థుల ప్రగతి గురించి చర్చించారు. విద్యార్థుల తల్లిదం డ్రులు పాఠశాల ప్రార్థనకు హాజరై స్వయంగా విద్యార్థులే ప్రార్థన చేయించడంమాసివారిని అభినందించారు.అనంతరం ప్రధానోపాధ్యా యులు లక్ష్మినారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో విద్యార్థుల ప్రగతి ప్రదర్శన చేశారు. ఉపాధ్యాయులు బాలమణి, శ్రీనివాసులు, వెంకటేష్, పద్మావతిలు మాట్లాడుతూ పాఠశాలలో విద్యా ర్థులకు బట్టి విధానంలో కాకుండా బోధనోపకరణాలను ఉపయోగించి అర్థవంతంగా బోధన చేస్తున్నామని, ఇంకా పాఠశాలలో చేపడుతున్న స్పోకెన్‌ఇంగ్లీష్, కంప్యూటర్ విద్య తదితర అంశాలపై వినూత్న కార్యక్రమాలను సమావేశంలో వివరించారు. పరీక్షల సమయం దగ్గర వస్తున్న సందర్భంలో విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఇంటివద్ద వారు చదువుకోవడానికి అనుకూలమైన వాతా వరణం ఏర్పాటు చేయాలని తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు సూచించారు. విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియంలో నాణ్యమైన విద్యను అందిస్తున్నందుకు ఉపాధ్యాయులను విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేకంగా అభినందించారు. అదేవిధంగా పాఠశాలలో అత్యధిక మార్కులు సాధించిన ఇద్దరు విద్యార్థులకు 4 వేల చొప్పున నగదు ప్రోత్సాహకం అందిస్తానని పాతుకుల రామచంద్రయ్య సమావే శంలో ప్రకటించారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు లక్ష్మినారాయణ, వెంకటేష్, శ్రీనివాసులు, బాలమణి, పద్మ, విద్యార్థులు తల్లిదండ్రులు పరమేష్, బాల్‌నారాయణ, బాలరాం, లక్ష్మయ్య, శ్రీను, శివశంకర్, మహేష్, నిరంజన్, మంజుల, సునిత, వసంత తదితరులు పాల్గొన్నారు.

తల్లిదండ్రుల సమావేశంలో మాట్లాడుతున్న హెచ్‌ఎం లక్ష్మినారాయణ

విద్యార్థినులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని చదుకోవాలి

కల్వకుర్తి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త: విద్యార్థినులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని చదుకోవాలని, మన లక్ష్యం కోసం కష్టపడి కాకుండా ఇష్ట పడి చదివి లక్ష్యాన్ని చేరుకోవాలని ఎంపీఐ రాంబాబు అన్నారు. శని వారం కల్వకుర్తి పట్టణంలోని ఆశ్రమ పాఠశాల బాలికల విద్యాల యంలో 10వ తరగతి విద్యార్థినులకు అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాప కులు ఆనంద్‌గౌడ్ ఆధ్వర్యంలో పంపిణీ కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ఎంపీఐ రాంబాబు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థినులకు పరీక్ష ప్యాడ్లను అందించారు. ఈ సంద ర్భంగా ఆయ న మాట్లాడుతూ తరగతి గదుల్లోని పాఠాలను శ్రద్ధగా విని అర్థం చేసుకున్నప్పుడే పరీక్ష సమయంలో రాయడానికి సులువుగా ఉంటుందన్నారు. పరీక్ష సమయంలో విద్యార్థినులు ఆధైర్యపడకుండా ధైర్యంగా పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించా లన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, ఉపాధ్యాయులు పిటీ జానకి, ఫౌండేషన్ సభ్యులు రవి, నరేష్, విక్రమ్‌గౌడ్, సాయి తదితరులు ఉన్నారు.

విద్యార్థినులకు పరీక్ష ప్యాడ్లు అందజేస్తున్న దృశ్యం

వనపర్తి డిఎస్పి ఆనందరెడ్డి సేవలు జిల్లాకు చిరస్మరణీయమైనవి

వనపర్తి టౌన్,ఫిబ్రవరి 17,ప్రభాతవార్త: వనపర్తి జిల్లాలో డిఎస్పీగా విధులు నిర్వహించి బదిలీ అయిన డిఎస్పీ ఆనందరెడ్డి శుక్రవారము రాత్రి ఎస్ఎల్‌వి గ్రాండ్ ఫంక్షన్ హాల్లో ఘనంగా వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి,మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో డిఎస్పీ గా 02.3.2022 నుండి 16.2.2024 వరకు విధులు నిర్వహించిన ఆనంద రెడ్డి ఎన్నో పోలీస్ సమస్యలను తన అనుభవంతో పరిష్క రించారు.ఇటీవలి జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో నోడల్ అధికారిగా తన బాధ్యతలను ఎంతో సమర్థవం తంగా నిర్వహించారని కొనియాడారు.మదనాపురం పోలీస్ స్టేషన్లో ఒక కేసులో ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్‌గా ఉండి చాలా చక్కగా ఇన్వెస్టిగేషన్ చేసి నేరస్తునికి 20 సంవత్సరాలు శిక్ష పడేలా ఇన్వెస్టిగేషన్ చేశారని ఆనందరెడ్డికి ఎస్పీ శుభాకాంక్షలు తెలిపారు.వనపర్తి జిల్లాలోని సిఐలు మరియు ఎస్సైలు సైతం ఆనంద రెడ్డి సేవలను అందించటం తనకు ఎంతో సంతృప్తినిచ్చిందన్నారు.వనపర్తి డిఎస్పిగా మనర్థవంతంగా పనిచేందుకు తోటి పోలీసులు, ప్రజ లు పాత్రికేయులు ఇచ్చిన సహ కారం మరువలేనని ఆనంద రెడ్డి తెలిపారు.కష్టకాలంలో విధులు నిర్వహించవలసి వచ్చిన అన్నింటిని అధిగమించి పనిచేయగలిగానని చెప్పారు.ఆయన బదిలీ అయిన సందర్భంగా జిల్లాలోని ఎస్పీ రక్షిత కె మూర్తి ,జిల్లా అడిషనల్ ఎస్పీ శ్రీరామదాసు తేజావత్ జిల్లా లోని సిఐలు ఎస్సైలు సిబ్బంది ఆనంద రెడ్డి సన్మానించారు.మరోవైపు వనపర్తి జిల్లా నూతన డిఎస్పీగా జే వెంకటేశ్వర రావుకి జిల్లా పోలీసులు స్వాగతం పలికారు.అనంతరం డిఎస్పి జే.వేంకటేశ్వరరావు మాట్లాడుతూ జిల్లాలోని శాంతిభద్రతలను కాపాడేందుకు పూర్తి స్థాయిలో పనిచేస్తానని చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ శ్రీ రామదాసు తేజావత్ వనపర్తి జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ మధుసూదన్ వనపర్తి సిఐ నాగభూషణం కొత్తకోట సీఐ రత్నం ఆత్మకూరు సిఐ శివకుమార్ రిజర్వ్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్ మరియు అప్పలనాయుడు జిల్లాలోని ఎస్ఐలు అందరూ డిసిఆర్బి సిబ్బంది పాల్గొన్నారు.

డిఎస్పి ఆనంద రెడ్డి వీడ్కోలు సమావేశంలో పాల్గొన్న ఎస్పీ రక్షిత కె మూర్తి

నాకు, నా ప్లాటుకు రక్షణ కల్పించండి

- పుల్లూరు చౌరస్తాలో సర్వే నెంబర్251లో 11సెంట్ల జాగా కొనుగోలు

- పక్క ప్లాటు వ్యక్తి రవికుమార్ తన ప్లాటును ఆక్రమిస్తున్నాడని ఫిర్యాదు

- రక్షణ కల్పించండంటూ ఉండవెల్లి ఎస్సైని ఆశ్రయించిన బాధితుడు

మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త: తనకు ప్రాణహాని ఉందని, తనకు తన ప్లాటుకు రక్షణ కల్పించాలంటూ కర్నూ ల్‌కు చెందిన షేక్ మహ్మద్ ఇబ్రహీం ఉండవెల్లి ఎస్సైకి శనివారం ఫిర్యాదు చేశారు. బాధితుడి కథనం మేరకు.. కర్నూల్‌కు చెందిన షేక్ మహ్మెద్ ఇబ్రహీం ఉండవెల్లి మండలం పుల్లూరు గ్రామ పరిధిలోని అలంపూర్ చౌరస్తాలో సర్వే నెంబర్ 251లో 2004లో వలిబాషా నుంచి 11సెంట్ల జాగా కొన్నాడు. అయితే తన పక్క ప్లాట్ పి.రవి అనేవ్యక్తి 8సెంట్ల జాగా కొనుగోలు చేశాడు. ప్లాట్ ఆసరాగా చేసుకొని రాజకీయ పలుకుబడి ఉపయోగించి తనను బెదిరిస్తున్నాడని,గుండాలతోదాడి చేసేం దుకు పూనుకుంటున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. శనివాదం ప్రజా సంఘాల నాయకులతో కలిసి ప్లాట్ వద్ద నిరసన తెలిపారు. న్యాయబద్ధంగా షేక్ మహ్మద్ చెందిన జాగాను రవికుమార్ అనే వ్యక్తి ఆక్రమణకు ప్రయత్నిస్తున్నాడని ప్రజాసంఘాలు పేర్కొన్నాయి.కావునా తనకురక్షణ కల్పించాలని కోరు తూ ఉండవెల్లి ఎస్సైకు ఫిర్యాదు చేశారు.అలంపూర్ ప్రాంతంలో చాలావరకు ప్రభుత్వ భూములు అన్యా క్రాంతం అయినట్లు ప్రజాసంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. అయితే సదరు వ్యక్తి ఇప్పటికే పలు వురురాజకీయ నాయకుల పేర్లు చెప్పి కబ్జాలు చేస్తున్నారని చెబుతున్నారు. ఇప్పటికైనా రెవెన్యు, పోలీస్ అధికారులు అన్ని ఆధారాలు పరిశీలించి బాధితులకు న్యాయం చేయాలని కోరుతున్నారు. అయితే ఇదే విషయమై ఉండవెల్లి తాసిల్దార్‌ను వివరణ కోరగా తనకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని పేర్కొన్నారు.



వివాదంలో ఉన్న స్థలం

ఇబ్రహీం, బాధితుడు

వాల్మీకి సాధువు శ్రీఉమేష్ నాత్ మహారాజ్ రాజ్యసభకు ఎంపిక పట్ల హర్షం

వనపర్తి ప్రతినిధి,ఫిబ్రవరి 17,ప్రభాతవార్త: మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ఉజ్జయిని జిల్లా సాధువు పూజ్య బాలయోగి ఉమేష్ నాథ్ జీ మహారాజ్ పీఠాధిస్వర శ్రీక్షేత్రం వాల్మీకికి మధ్యప్రదేశ్ నుంచి రాజ్యసభకు ఎంపిక కావడం హర్షించదగ్గ విషయమని మహబూబ్‌నగర్ ఉమ్మడిజిల్లా వాల్మీకి కన్వీనర్ మండ్ల దేవన్న నాయుడు అన్నారు.శనివారం జిల్లా కేంద్రం లోని ప్రైవేట్ భవనంలో విలేకరులతో మాట్లాడుతూ భారతదేశంలో ఈ రోజు మొత్తం వాల్మీకులు ఆనందించే రోజుఅని,వాల్మీకి జాతికిఒకే ఒక్కరు ఉజ్జయిని పీఠా ధిపతికి రాజ్యసభకు పంపించడానికి నిర్ణయం తీసుకున్నందుకు భారత ప్రధా నమంత్రి నరేంద్ర మోడీకి.జెపి నడ్డకు, అమిత్ షాకు,వాల్మీకి సమాజం మొత్తం ధన్యవాదాలు తెలుసుతుందన్నారు.భారతదేశంలో జంతువులను వేటను ప్రధాన వృత్తిగా కలిగి ఉన్న ఆటవీకుల్లో బోయ జాతి ఒకటని,వాల్మీకి బోయల ప్రాచీన అడవి తెగలు వారు బతుకుదెరువు కొరకు గతంలో బోయల పై సిటి యాక్టివ్ క్రైమ్) తెగగా ముద్రించి సమాజం నుంచి దూరం చేసినారు అని,తిరిగి బోయాలను ఎస్టీలుగా పునర్ధించాలని ఆయన డిమాండ్ చేశారు.బోయలఎస్టీ రిజర్వేషన్ బిల్లు గత బిఆర్ఎస్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని మాలి వర్గాన్ని కూడా ఎస్టీలో జాబితాలో చేరుస్తామని అసెంబ్లీలో బోయలను మోసపూరిత తీర్మానం చేశారని,కేంద్ర ప్రభుత్వాన్ని కూడా పంపించారని ఇప్పుడు ఉన్న రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి వాల్మీకి బోయలను పార్లమెంటులో చర్చించి బిల్లు ఆమోదించే విధంగా చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు బుసిరెడ్డి స్వామి,వాల్మీకి పట్టణ నాయకులు నల్లపోతుల రవి నాయుడు,ఎద్దుల రవి నాయుడు,వంశీ నాయుడు,వాల్మీకి నాయకులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న వాల్మీకి సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లా కన్వీనర్ మండ్ల దేవన్న నాయుడు

మానవత్వం చాటుకున్న సీఐ

వెల్దండ, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త: హైదరాబాద్-శ్రీశైలం జాతీయ ప్రధా న రహదారిపై జేపీనగర్ సమీ పంలోని భగత్‌సింగ్ తండాకు చెందిన భోంసింగ్, బుజ్జి దంపతులు తమ బంధువుల అంత్య క్రియలకు వెళ్లి తిరిగి స్కూటీపై వస్తుండగా ప్రమాదవశాత్తు క్రింద జారిపడ్డారు. గమనించిన వెల్దండ సీఐ విష్ణు వర్ధన్‌రెడ్డి గాయపడిన వారిని చికిత్స నిమిత్తం ఆటోలో ఆసుపత్రికి తరలించారు. గాయ పడిన వారిని గమనించి చికిత్సకు తరలించ డంతో సీఐ మానవత్వం చాటుకున్నారని పలువురు పేర్కొంటు న్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది శ్రీనివాస్‌రెడ్డి, జానకిరామ్, కిషన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

సాతర్ల తాజా మాజీ సర్పంచుకు ఘన సన్మానం

ఇటిక్యాల ఫిబ్రవరి 17 ప్రభాతవార్త: మండల పరిధిలోని సాతర్ల గ్రామ తాజా మాజీ సర్పంచు జయచంద్ర రెడ్డి వారి పదవికాలం ఫిబ్రవరి 1వ తేదితో ముగిసింది. ఆయన గ్రామానికి 2 సార్లు వరుసగా 10 సంవత్సరాల పాటు సర్పంచుగా పనిచేసి గ్రామాభివృద్ధి కోసం దాదాపు 2 కోట్లకు పైగా గ్రామంలో వివిధ అభివృద్ధి పనులు చేపట్టి గ్రామ అభివృద్ధి కోసం కృషి చేశారు. నేపథ్యంలోనే తాజా మాజీ సర్పంచు జయచంద్రరెడ్డి 10 సంవత్సరాలు సర్పంచుగా పని చేయడంతో శనివారం గ్రామ ప్రజల ఆధ్వర్యంలో రైతు వేదికలో తాజా మాజీ సర్పంచు జయచంద్రారెడ్డిని గ్రామ ప్రజలు,నాయ కులు, వ్యవసాయ శాఖ ఏఈఓ జయన్న అంగన్‌వాడీ టీచర్లు, వైద్య సిబ్బంది, ఆశాకార్యకర్తలు శాలువా పూలమాలతో ఆయనను ఘనంగా సత్కరించారు. ఇదే సందర్భంగా మాజీ సర్పంచు జయ చంద్రరెడ్డి ఉపసర్పంచు రామన్నను

పిఎం కిసాన్‌కు ఈకైవైసి ఆధార్ అనుసంధానం తప్పనిసరి

రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయాధికారి నాగార్జున్‌రెడ్డి

లింగాల,ఫిబ్రవరి 17 ప్రభాతవార్త : పిఎం కిసాన్‌కు ఈకైవైసి ఆధార్ అనుసంధానం తప్పనిసరిగా చేయించుకోవాలని వ్యవసాయశాఖ అధికారి నాగార్జునరెడ్డి కోరారు. శనివారం మండల కేంద్రంలోని పిఎం కిసాన్‌కు ఈకెవైసి ఆధార్ అనుసంధానంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 330మంది రైతులు ఈకెవైసి చేయించుకోలేదని తెలిపారు. రైతులు సమీపంలోని మీ సేవ కేంద్రాల్లో లేదా వ్యవసాయ శాఖ కార్యాలయంలో చేయించుకోవాలని సూచించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏఈఓ సురెంద్రరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులు

లింగాల,ఫిబ్రవరి 17 ప్రభాతవార్త: మండల పరిధిలోని అంబట్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి విద్యాబోధన చేశారు. విద్యార్థుల తరగతి గదిలో పాఠ్యాంశాలను చాలా చక్కగా విన్నారు. ప్రధానోపాధ్యాయురాలిగా చింతకింది అశ్విని, కలెక్టర్ గుంటస్వామి, జిల్లా విద్యాశాఖ అధికారి వై.మహేష్, డిప్యూటి డీఈఓ సాదిక్, జడ్పీ సీఈఓ శైలజ, ఎంఈఓగా నందిని వ్యవహరించారు. విద్యా బోధనలో ప్రథమ బహుమతి ఎ.లక్షిత పదవ తరగతి, ద్వితీయ బహుమతి గోవర్ధన్ ఏదవ తరగతి, పి.సైదులు, పదవ తరగతి తృతీయ బహుమతి గెలుచుకున్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు తాహెర్‌పాషా, ఉపాధ్యాయులు ఆచారి, శ్రీనివాసులు, సుబ్బయ్య, విజయలక్ష్మి, సూర్యనారాయణ, రామచంద్రం, పద్మమ్మ, షబానాబేగం, ఉమాదేవి, అటెండర్ వహీద్ పాల్గొన్నారు.

వైభవంగా శకటోత్సవం

బిజినపల్లి,ఫిబ్రవరి 17 ప్రభాతవార్త : మండల కేంద్రంలోని ఆనందగిరి లక్ష్మి వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం వైభవంగా శకటోత్సవం నిర్వహించారు. గ్రామస్తులు, రైతులు ఎద్దుల బండ్లను ట్రాక్టర్లను ప్రత్యేక అలంకరణలో ఆలయం చుట్టు ఊరేగించారు. ఆనంద్‌గిరి ఆలయ ఊరేగింపు ప్రాంగణంలో ఆనందోత్సవాల మధ్య శకటోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

శివనామ స్మరణతో మారుమోగిన దమాయపల్లి

కోయిల్‌కొండ,ఫిబ్రవరి 17 ప్రభాతవార్త : మండల పరిధిలోని దమాయపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ కె. హనుమంతు స్వగృహంలో శనివారం ద్వాదశి జ్యోతిర్లింగాల మహా పడిపూజ కార్యక్రమాన్ని శివస్వాములు నిర్వహించారు. ఈ పడిపూజ మహా కార్యక్రమానికి శివస్వాముల గురుస్వామి కనాయపల్లి శివకుమార్ ముఖ్యఅతిథిగా హాజరై మెట్లపూజ కార్యక్రమాన్ని మహాపడిపూజ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి అభిషేకం, నైవేద్యం సమర్పించారు. శివనామ సంకీర్తనలతో దమాయపల్లి గ్రామం మారుమోగిపోయింది. శివస్వాముల మహాపడిపూజ కార్యక్రమానికి మండలం నుంచే కాకుండా ఇతర మండలాల నుంచి శివస్వాములు భారీగా తరలివచ్చారు. భారీగా తరలివచ్చిన శివస్వాములందరికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వాహకులు ఏర్పాటు చేశారు. శివస్వాముల గురుస్వామి అయిన శివకుమార్ శివస్వాములకు పూజా విధానం గురించి తెలిపారు. కార్యక్రమంలో గురుస్వాములు హోటల్ యాదయ్య, జి. వీరేష్,నర్వ రమేష్,రవికుమార్,కృష్ణప్రభ, శివస్వాములు బిజినేపల్లి యాదయ్య,హర్షవర్ధన్, జి.రాములు, జి. మైబు, కృష్ణ, నవీన్ పాల్గొన్నారు.

ఎస్‌ఐ శివకుమార్‌ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



పెద్దమందడి ఫిబ్రవరి 17 ప్రభాతవార్త: పెద్దమందడి మండల పోలీస్‌స్టేషన్ నూతన ఎస్‌ఐ శివకుమార్‌ను చీకరు చెట్టు తండా గ్రామ మాజీ సర్పంచు రాధాకృష్ణ, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు వంకడవత్ గోపాల్ నాయక్, పాత్లావత్ కిషన్‌నాయక్, పాత్లావత్ కంధర్ నాయక్, భాషనాయక్, తావుర్య నాయక్, రాజునాయక్, చందర్‌నాయక్‌లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు.

భక్తిశ్రద్ధలతో ఉద్దాల మహోత్సవం

బిజినేపల్లి,ఫిబ్రవరి 17 ప్రభాతవార్త: పాలెం శ్రీ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం ఉద్దాల మహోత్సవం అంగరంగ వైభవంగా కొనసాగింది. గోవింద నామస్మరణ మధ్య స్వామివారికి భక్తులు ఉద్దాలు సమర్పించారు. ఉదయం నిత్యారాధన ప్రబంధ పారాయణం హోమ బలిహరణం నివేదన తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. ఉద్దాల మహోత్సవం అనంతరం హోమం బలిహరణ అశ్వవాహన సేవపై స్వామి అమ్మవార్లు ఊరేగింపు నివేదన కార్యక్రమాలు నిర్వహించారు.

వైభవంగా రథసప్తమి వేడుకలు

బిజినేపల్లి,ఫిబ్రవరి 17 ప్రభాతవార్త: పాలెం శ్రీఅలివేలు మంగ సమేత వెంకటేశ్వరస్వామి రథసప్తమి వేడుక రమణీయంగా కమనీయంగా అశేష జనవాహని మధ్య భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. శనివారం తెల్లవారుజామున ప్రత్యేక అలంకరణ మధ్య ఏర్పాటు చేసిన రథంపై స్వామి అమ్మవార్లను గ్రామంలోని పురవీధుల గుండా గోవింద నామస్మరణ మధ్య ఊరేగించారు. రథోత్సవ ఊరేగింపునకు ముందు ఆలయ ప్రధాన అర్చకులు కొరవి రామానుజాచార్యులు, వేద పండిత అర్చక బృంద విశేషంగా వేదమంత్రోచ్చరణాల మధ్య ప్రత్యేక హోమాలు, పూజలు నిర్వహించారు. ఉత్సవమూర్తులను ఆలయం నుండి రథం వరకు పల్లకి సేవలో గోవింద నామస్మరణ మధ్య భక్తి శ్రద్ధలతో తీసుకొచ్చారు. భక్తుల హరినామ స్మరణ మధ్య బాణాసంచా పేలుస్తూ స్వామివారిని రథంపై మహిళల మంగళ హారతులతో మంగళ వాయిద్యాల మధ్య రచ్చకట్ట వరకు భక్తిభావం మధ్య ఊరేగించారు. రథ సప్తమి వేడుక సందర్భంగా మహిళల కోలాటాలు, భక్తుల భజనలు హరికథ కాలక్షేపాలతో ఆలయ ప్రాంగణం భక్తి భావంతో ఉట్టి పడింది. స్వామివారికి భక్తులు తులాభారంతో తమ ముడుపులను చెల్లించుకున్నారు. రథసప్తమి వేడుక సందర్భంగా పోలీసులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా భద్రతా ఏర్పాట్లు చేశారు. ఆరోగ్యశాఖ ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేసి భక్తులకు సేవలందించారు. ఆలయ చైర్మన్ జున్న శేఖర్‌రెడ్డి భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో అర్చకులు జయంత్, విజయరాఘవాచార్యులు, శుక్లా, శ్రీవారి సేవలకు బండారు జగదీష్‌కుమార్, చైర్మన్ జున్న శేఖర్‌రెడ్డి, ఎంపిపి పి. శ్రీనివాస్‌గౌడ్, మాజీ సర్పంచ్ గోవిందు లావణ్య, కమిటి

రథోత్సవ వేడుకల్లో పాల్గొన్న అశేష భక్తజనం

సభ్యులు సురెందర్, బాలస్వామి, వెంకటేష్, రవిందర్‌రెడ్డి, గోపాల స్వామి, దయానందరావు, మధు, సత్యశ్రీ, ఆలయ సేవాపరులు భక్తులు పాల్గొన్నారు.

బిసి కులగణన కాంగ్రెస్‌తోనే సాధ్యం

కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గణేష్‌కుమార్

నారాయణపేట ప్రతినిధి,ఫిబ్రవరి17 ప్రభాతవార్త: బిసి కులగణన కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం. ఇందుకు కృషి చేసిన సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిలకు మక్తల్ కాంగ్రెస్ నేతలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మండల అధ్యక్షుడు గణేష్ కుమార్, సీనియర్ నేత కోళ్ల వెంకటేష్ ఆధ్వర్యంలో విలేఖరులతో మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ ఇచ్చిన విధంగా కుల గణనకు అసెంబ్లీలో తీర్మాణం చేసి ఆమోదించామని, అతి త్వరలో కులగణన సర్వేకు విధి విధానాలు ఖరారుచేసి, త్వరలోనే పూర్తిచేసి వివరాలు ప్రజలకు వెల్లడిస్తామని అన్నారు. రాష్ట్రంలో బిసిలు పెద్ద సంఖ్యలో ఉన్నారని, కులగణన సర్వేతో బిసిల వాటా నిర్ణయించి, వారికి తగిన విధంగా సంక్షేమ ఫలాలు అందించాలన్నదే సీఎం రేవంత్‌రెడ్డి అభిమతమని అన్నారు. గతంలో సమగ్ర కుటుంబ సరేవ చేసినా, వివరాలు బయటకు చెప్పలేదని అన్నారు. బీహార్, కర్ణాటక రాష్ట్రాల్లో మాత్రమే కులగణన సర్వే చేశారని, అయితే అక్కడ సమయం ఎక్కువ తీసుకున్నారని, తెలంగాలో త్వరగా సర్వే పూర్తి చేసేందుకు సీఎం రేవంత్‌రెడ్డి చర్యలు తీసుకుంటున్నారని అన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గణేష్‌కుమార్

కాంగ్రెస్ హయాంలోనే మైనార్టీలకు సరైన న్యాయం దక్కుతుందని మైనార్టీ నేతలు అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో నేతలు బి. నర్సింలు, వల్లంపల్లి లక్ష్మణ్, కట్టా సురేష్‌గుప్తా, ఎంపిటిసి రామలింగం, గొల్లపల్లి నారాయణ, కావలి శ్రీహరి, కావలి ఆంజనేయులు, మందుల నరెందర్, కున్సి నాగేందర్, శ్రీనివాస్, శంషుద్దిన్, అబ్దుల్ రెహమాన్, శాలం బిన్ ఉమర్, రహీం పటేల్, నగేష్, వాకిటి శ్యామ్, వాకిటి హన్మంతు, కల్లూరి గోవర్ధన్, గుంతల రవి, బి. నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

శాంతికుమార్‌ను గెలిపించుకుంటాం..!

బిసి నేతకే ఎంపి సీటు ఇవ్వాలి : బిసి సమాజ్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ ఎం. శ్రీనివాస్‌సాగర్

నారాయణపేట,ఫిబ్రవరి 17 ప్రభాతవార్త: భారతీయ జనతా పార్టీలో గత 12 సంవత్సరాలుగా సేవలందిస్తూ రాష్ట్ర కోశాధికారిగా పని చేస్తున్న బిసి నేత శాంతికుమార్‌కు మహబూబ్‌నగర్ పార్లమెంట్ సీటు కేటాయించాలని బిసి సమాజ్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ ఎం.శ్రీనివాస్ సాగర్ డిమాండ్ చేశారు. నారాయణపేట జిల్లా కేంద్రంలో శనివారం విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో బిసి ముఖ్యమంత్రి అంటూ ప్రకటించిన భారతీయ జనతా పార్టీ అత్యధిక సీట్లు బిసిలకు కేటాయించి ఎన్నికల్లో ముందుకు వెళ్లడం జరిగిందన్నారు. అదేకోణంలో భారతీయ జనతా పార్టీ ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కూడా అత్యధిక ఎంపి సీట్లు బిసిలకు కేటాయించాలని అలాగే మహబూబ్‌నగర్ పార్లమెంటరీ పరిధిలో అత్యధికంగా బిసిలు 60 నుంచి 65 శాతం ఉన్నందున బిసికి ఎంపి సీటు కేటాయిస్తే గెలిపించుకునే బాధ్యత బిసి సమాజ్ తీసుకుంటుందన్నారు. బిజెపిలో రెడ్డి సామాజిక వర్గానికి చెందిన డికె అరుణ, జితెందర్‌రెడ్డిలు పోటీ పడటం విడ్డూరంగా ఉందన్నారు. రెండుసార్లు ఎంపిగా పని చేసిన జితెందర్‌రెడ్డి ఈసారి పోటీల్లో మళ్లీ నేను ఉన్నానంటూ కావడం బిసి సమాజం మొత్తం వ్యతిరేకిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉద్యోగానికి సైతం రాజీనామా చేసి పార్టీకి సేవలందిస్తున్న శాంతికుమార్‌కు భారతీయ జనతా పార్టీ ఎంపి సీటు ఇచ్చి న్యాయం చేయాలన్నారు. మహబూబ్‌నగర్ పార్లమెంట్ పరిధిలోని రెండు జిల్లాల బిజెపి అధ్యక్షులకు బిసి నేత శాంతికుమార్‌కు ఎంపి సీటు కేటాయించాలని కోరుతూ వినతి పత్రాన్ని త్వరలో అందజేస్తామన్నారు.బిసిలందరూ రాజకీయంగా ముందుకు వెళ్లేందుకు ప్రతి ఒక్కరు సిద్ధం కావాలని, ఇప్పుడు కాకుంటే భవితరాల వారికి అన్యాయం చేసినట్లే అవుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీలో బిసి నాయకులు ఎవరు లేరా

మాట్లాడుతున్న బిసి సమాజ్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ ఎం. శ్రీనివాస్‌సాగర్

అని ఆయన ప్రశ్నిస్తూ ఎన్‌పి వెంకటేష్, సంజీవ్ ముదిరాజ్ వంట వారు సీనియర్లు ఉన్న కాంగ్రెస్ పార్టీలో ఎంపి సీట్లు కేటాయించి సముచిత స్థానం ఇవ్వాలన్నారు. టిఆర్ఎస్ పార్టీ నుంచి శ్రీనివాస్‌గౌడ్, అంజయ్య యాదవ్ లాంటి సీనియ్లుకు అవకాశం కల్పించాలన్నారు. ఈ రెండు పార్టీలు పునరాలోచించుకుని అత్యధిక బిసిలు ఉన్న మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో ఖచ్చితంగా బిసి అభ్యర్థులకు ఎంపిసీట్లు కేటాయించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో బిసి సమాజ్ ఉమ్మడి జిల్లా కో కన్వీనర్ సవారి సత్యం ముదిరాజ్, సంఘం నాయకులు ఆశన్న ముదిరాజ్, సగర సంఘనాయకులు శ్రీనివాస్, బిసిసేన రాష్ట్ర కార్యదర్శి జెవి రావు, వాల్మీకి సంఘం నాయకులు నీలప్ప, నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు అశోక్‌కుమార్,పట్టణ అధ్యక్షులు కేశవ్‌ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శులు రవి, నరేష్ పాల్గొన్నారు.

బిసి నేతలకే ఎంపి టికెట్ కేటాయించాలి

●ఓబిసి డెవలప్‌మెంట్ ఫోరం డిమాండ్

మహబూబ్‌నగర్ బ్యూరో,ఫిబ్రవరి 17 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర స్వప్నాన్ని సాకారం చేసే దిశగా సబండ వర్గాలు తమ ప్రయత్నాలని తెలంగాణ రాష్ట్రం కోసం ఓబిసిలు తమ విలువైన సమయాన్ని, కాలనీ త్యాగం చేశారని, తెలంగాణ రాష్ట్ర సాధనలో ఓబిసిల పాత్ర ఎంతో కీలక పాత్ర వహించిందని మహబూబ్‌నగర్ ఎంపి టికెట్‌ను అన్ని పార్టీలు బిసి నేతలకే కేటాయించాలని ఓబిసి డెవలప్‌మెంట్ ఫోరం నాయకులు డిమాండ్ చేశారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఓబిసి ఫోరం జిల్లా అధ్యక్షుడు కోట్ల కిశోర్ మాట్లాడారు. జనాభాలో జనాభా దామాషా ప్రకారం 70 శాతం బిసిలు ఉన్నప్పటికి మా ఆత్మ గౌరవం మా రాజ్యాధికారం అనే ఒకే ఒక సంకల్పంతో ఒకే ఒక ఎజెండాతో ఎత్తిన పిడికిలిని దించబోమని స్పష్టం చేశారు. బిసిలు దశాబ్దాల నుండి రాజ్యాధికారం కోసం పల్లకిలు మోయడమే తప్ప పల్లకిఎక్కే దిశగా బిసిలు ప్రయత్నాన్ని కొన్ని సామాజిక వర్గాలు వమ్ము చేస్తున్నాయన్నారు. 10శాతం ఉన్న అగ్రవర్ణ సామాజిక వర్గాలు మాత్రమే రాజ్యాధికారాన్ని చేజిక్కించుకుంటున్నాయని రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో మా బిసిల ఆత్మ గౌరవాన్ని ఐక్యతను నిలబెట్టుకునే విధంగా ముందుకు వెళ్తామని తేల్చి చెప్పారు. మహబూబ్‌నగర్ పార్లమెంట్ ఎంపి సీటు బిజెపి నుంచి శాంతి కుమార్‌కు కేటాయించాలని బిఆర్ఎస్ పార్టీ, బిజెపి పార్టీ, కాంగ్రెస్ పార్టీ బిసి నాయకులకు మాత్రమే టికెట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఓబిసి డెవలప్‌మెంట్ ఫోరం యువత అధ్యక్షులు టంకరి శివప్రసాద్‌యాదవ్, ఓబిసి నాయకులు చంద్రశ్రీకాంత్‌యాదవ్, సాయికుమార్, విజయ్, సాయి, మల్లేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కోట్ల కిశోర్

శనైశ్చరస్వామికి తిల,తైల అభిషేక పూజలు

బిజినేపల్లి,ఫిబ్రవరి17 ప్రభాతవార్త: వడ్డెమాన్ మాఘమాసం శనివారం అష్టమి, నవమి నాడు శ్రీ సార్థాసప్త జేష్టమాత సమేత శనేశ్వర స్వామికి ప్రత్యేకంగా తిల అభిషేకాలు పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు డా. గవ్వమఠం విశ్వనాథ శాస్త్రి మాట్లాడుతూ మాఘమాసంలో శనేశ్వరస్వామికి, పరమ శివునికి పూజలు చేయడం విశేష పుణ్య ఫలితం లభిస్తుందన్నారు. మాఘమాసంలో శనేశ్వరస్వామికి, పరమ శివునికి పూజలు చేయడం విశేష పుణ్య ఫలితం లభిస్తుందన్నారు. మాఘమాసంలో శనివారం అష్టమి, నవమి, త్రయోదశి చతుర్థశి అమావాస్య తిథులు రావడం ప్రత్యేక రోజులుగా వర్ణించారు. భక్తుల జన్మరిత్యా, గోచార రిత్యా అర్ధాష్టమ శని, అష్టమశని, ఏలినాటి శనిగ్రహదోషాలు తొలగుటకు, శనిగ్రహ శాతం కొరకు శనేశ్వరస్వామిని నువ్వులనూనె, జిల్లెడుపూలు, జమ్మి ఆకులతో ఈ రోజు పూజించాలన్నారు. బ్రహ్మసూత్రం గల పరమశివునికి తెల్లవారుజామున భక్తులచే రుద్రాభిషేక పూజలు, అర్చనలు ప్రత్యేకంగా నిర్వహించినట్లు ఆయన తెలిపారు. గణపతి, నందీశ్వరస్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు తెల్లవారు జామునుండి స్వామివారికి ప్రత్యేకంగా అభిషేకాలు, అష్టోత్తర, అర్చనలు పూజలు చేశారు. శివస్వాములు పరమశివుని పూజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గోపాలరావు, గ్రామ ఆలయ కమిటి సభ్యులు వీరశేఖర్, ప్రభాకర్, పుల్లయ్య, ఆలయ అర్చకులు గవ్వమఠం శాంతికుమార్, ఉమామహేశ్వర్ జయంత్, సాయి, సిబ్బంది గోపాల్‌రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ సీఎం కెసిఆర్ జన్మదిన వేడుకలు

రాజాపూర్,ఫిబ్రవరి 17 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు జన్మదిన వేడుకలను పురస్కరించుకుని శనివారం రాజాపూర్ మండల కేంద్రంలోని భారత రాష్ట్ర సమితి జెండా వద్ద పార్టీ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్‌చేసి పలువురికి తినిపించారు. అనంతరం రాజాపూర్ ముఖ్య కూడలిలో పలువురికి పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాజాపూర్ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన భారత రాష్ట్ర సమితి నాయకులు, బిఆర్ఎస్ యూత్ వింగ్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కెసిఆర్ జన్మదినం సందర్భంగా అన్నదానం: తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి భారత రాష్ట్ర సమితి అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు జన్మదిన మహోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం జడ్చర్ల పట్టణంలోని శ్రీ సత్వేశ్వర సేవాశ్రమంలో రాజాపూర్ మండల భారత రాష్ట్ర సమితి యూత్‌వింగ్ అధ్యక్షులు బంగారు వెంకటేష్ ఆధ్వర్యంలో అన్న దానం నిర్వహించారు. ఈ సందర్భంగా బంగారు వెంకటేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం నీళ్లు, నిధులు నియామకాలు, కోసం ప్రాణాలు సైతం లెక్క చేయని నిరంతరం శ్రామికుడు ఎందరో జీవితాల్లో వెలుగులు నింపిన ప్రజల మనిషి మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అని పేర్కొన్నారు. అన్నదాన కార్యక్రమంతో పాటు పండ్లు పంపిణీ చేసినట్లు వెంకటేష్ తెలిపారు.కార్యక్రమంలో ఎంపిటిసిశేఖర్‌గౌడ్, సోషల్ మీడియా ఇంఛార్జి విజయ్‌కుమార్, యువ నాయకులు పాతబజార్ శివ, కెసిఆర్ సేవాదళ్ మండల అధ్యక్షులు సున్నపు శ్రీనివాస్, శివప్రసాద్, శివ, రాజేష్, హరీష్, బిఆర్ఎస్ నాయ కులు పాల్గొన్నారు.

విద్యుత్ ఉద్యోగులు నిరసన ప్రదర్శన

వనపర్తి టౌన్ ఫిబ్రవరి 17 ప్రభాతవార్త: నేషనల్ కోఆర్డినేషన్ కమిటీ ఆఫ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ ఇంజనీర్స్ (యన్‌సిసిఓఈఈఈ) ఆదేశాల మేరకు కేంద్ర ప్రభుత్వ విద్యుత్ సవరణ బిల్లు 2022 కు వ్యతిరేకంగా సంయుక్త కిసాన్ మోర్చా, సెంట్రల్ ట్రేడ్ యూనియన్ల సామూహిక పోరాటానికి మద్దతుగా వనపర్తి విద్యుత్ శాఖ సూపరిండెంట్ ఇంజనీర్ కార్యాలయం దగ్గర విద్యుత్ ఉద్యోగులు నిరసన ప్రదర్శన చేపట్టారు. ధర్నాలో 1104, 327 యూనియన్ నాయకులు ఎఈఎస్ సబ్ ఇంజనీర్లు ఎఎఓ ఈఆర్ఓ పాల్గొన్నారు.

సీఎం సలహాదారును కలిసిన రాజీవ్‌రెడ్డి

గద్వాల్ ప్రతినిధి ఫిబ్రవరి 17 ప్రభాతవార్త: ముఖ్యమంత్రి ప్రధాన సలహాదారులు నరేందర్‌రెడ్డిని ఏఐసీసీ సౌత్ ఇండియన్ కమ్యూనికేషన్స్ చైర్మన్ రాజీవ్‌రెడ్డి శనివారం కలిశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యవహారాల ప్రధాన సలహాదారులు నరేందర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి గద్వాల్ నియోజకవర్గంలోని సమస్యల గురించి అభివృద్ధి పనుల గురించి చర్చించినట్లు రాజీవ్‌రెడ్డి తెలిపారు.

ఎస్పై నందికర్ నాయుడుకు సన్మానం

వీపనగండ్ల ఫిబ్రవరి 17 ప్రభాతవార్త: వీపనగండ్ల ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన నందికర్ నాయుడుకు ఎమ్మార్పీఎస్ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మీసాల నాగరాజు వనపర్తి జిల్లా ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ వీపనగండ్ల పోలీస్ స్టేషన్ ఎస్ఐ నూతనంగా బాధ్యతలు చేపట్టిన నందికర్ నాయుడును మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన కార్యకర్తలతో కలిసి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో దయ్యపు రవి వర్మ, ఎమ్మార్పీఎస్ నాయకులు మీసాల రాము, టిఎంఆర్పిఎస్ నాయ కులు దయ్యపు రాఘవేంద్ర ప్రవీణ్, సులిగిరి నాగరాజు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్‌కు ఘన సన్మానం

ఇటిక్యాల,ఫిబ్రవరి 17 ప్రభాతవార్త : మండల పరిధిలోని సాతర్ల గ్రామ తాజా మాజీ సర్పంచ్ జయచంద్రారెడ్డి వారి పదవి కాలం ఫిబ్రవరి 1వ తేదీతో ముగిసింది. ఆయన గ్రామానికి 2 సార్లు వరుసగా 10 సంవత్సరాల పాటు సర్పంచ్‌గా పనిచేసి గ్రామాభివృద్ధి కోసం దాదాపు 2 కోట్లకు పైగా గ్రామంలో వివిధ అభివృద్ధి పనులు చేపట్టి గ్రామ అభివృద్ధి కోసం కృషి చేశారు. ఈ నేపథ్యంలోనే తాజీ, మాజీ సర్పంచ్ జయచంద్రరెడ్డి 10 సంవత్సరాలు సర్పంచ్‌గా పని చేయడంతో శనివారం గ్రామ ప్రజల ఆధ్వర్యంలో రైతు వేదికలో తాజా, మాజీ సర్పంచ్ జయచంద్రారెడ్డిని గ్రామ ప్రజలు, నాయకులు, వ్యవసాయ శాఖ ఏఈఓ జయన్న, అంగన ్వాడి టీచర్లు, వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు శాలువా పూలమాలతో ఆయనను ఘనంగా సత్కరించారు. ఇదే సందర్భంగా మజీ సర్పంచ్ జయచంద్రారెడ్డి ఉపసర్పంచ్ రామన్నను అలాగే 9 మంది వార్డు మెంబర్లను ఘనంగా సన్మానించారు. అలాగే మాజీ సర్పంచ్ వెంకటన్నగౌడ్‌ను జయచంద్రారెడ్డి సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామానికి 10 సంవత్సరాల పాటు సర్పంచ్‌గా పనిచేసి గ్రామాభివృద్ధి కోసం తనవంతు కృషి చేయడంతో తాజా,మాజీ సర్పంచ్ జయచంద్రరెడ్డిని ప్రశంసలతో అభినందించి గ్రామానికి చేసిన సేవలను కొనియాడారు.

ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పజెప్పం

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ కు ఓటేయాలని పిలుపునిచ్చారు.మబూబ్‌బ్‌నగర్ ఎంపీగా చల్లా వంశీచంద్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. చల్లా వంశీచంద్‌రెడ్డి మాట్లాడుతూ పాలమూరు జిల్లాలో సమస్యలు తెలుసుకునేందుకే న్యాయ యాత్ర చేపట్టినట్లు చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి, మల్లు భట్టి విక్రమార్క హయాంలో మరో జలయజ్ఞం చేపట్టినట్లు పేర్కొన్నారు. కొడంగల్ - నారాయణపేట ఎత్తిపోతల పథకానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలిపారు. ఈ పథకం వల్ల లక్ష ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. జడ్చర్లకు సైతం జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి సహకారంతో లక్షా 40వేల ఎకరాలు సాగునీరందిస్తామని హామీ ఇచ్చారు.జడ్చర ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి మాట్లాడుతూ గత ఎమ్మెల్యే 14ఏండ్లు అధికారంలో ఉండి కనీసం 14 నిమిషాలు కూడా అసెంబ్లీలో మాట్లాడలేదని తెలిపారు. తాను అసెంబ్లీలో జడ్చర్ల సమస్యలపై మాట్లాడానని పేర్కొన్నారు. జడ్చర్లకు ఖబరస్తాన్ కోసం, ఈద్గా, బైపాస్ రోడ్డు కోసం అసెంబ్లీలో ప్రస్తావించానన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు ఒబేదుల్లా కొత్వాల్, నాయకులు బాలాజీసింగ్, అశోక్, రాజు, గిరిప్రసాద్, బైరంపల్లి రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులు స్నేహ పూర్వకంగా ఆటలు ఆడాలి

గద్వాల్ ప్రతినిధి ఫిబ్రవరి 17 ప్రభాతవార్త: క్రీడాకారులు స్నేహపూర్వక వాతావరణంలో క్రికెట్ ఆటఆడాలని ఓబీసీ సెలనజిల్లా చైర్మన్ సీడ్ ఆర్గనైజర్ నల్లారెడ్డి అన్నారు. రాజీవ్ గాంధీ ఇన్విటేషన్ క్రికెటర్ టోర్నమెంట్ సీజన్ 3, ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా, జోగులాంబ గద్వాల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. రాజీవ్ గాంధీ సీజన్ 3 క్రికెట్ పోటీ లకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు ఓబిసి జిల్లా అధ్యక్షులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నల్లారెడ్డి అందిస్తున్నారని నిర్వహకులు నర్సింహులు తెలిపారు. ఈ టోర్నమెంట్ 6వ రోజు మొదటి సెమీఫైనల్ శంకర్ , సౌమ్య, మధ్యలో మ్యాచ్‌కు టిపిసిసి ప్రతినిధి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ శంకర్, టాస్ వేసి మ్యాచ్ ప్రారంభించారు. ఈ మ్యాచ్‌కి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు బండ్ల చంద్రశేఖర్‌రెడ్డి, మహముద్ పాల్గొ న్నారు. అలాగే రెండో మ్యాచ్ మోమిన్ స్టార్ ఇసాక్ ఎక్స్‌ఐ, వీఎస్ మహ బూబ్‌నగర్ మ్యాచ్‌కు జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ జమాల్ టాస్ వేసి ప్రారంభించడం జరిగింది. చాలా మంది ముఖ్యనాయకులు కూడా టోర్నమెంట్‌కి సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇసాక్,మాజీ కౌన్సిలర్ తుమ్మల నరసింహులు, మాజీ కౌన్సిలర్ తిమ్మన్న,మాజీ కౌన్సిలర్ భాస్కర్‌యాదవ్, టోర్నమెంట్ కన్వీనర్స్ జమాల్, ఇలియాస్, జాంగీర్,యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాజేంద్ర, బంగ్లాషశ, గణేష్, కౌసర్ బేగ్, రవీంద్రరెడ్డి, కరాటే సత్యం, జయన్న, సత్యం, నవీన్, నారాయణ, షకీర్, సదిక్, రాజేశ్, రాము, మోహన్, కాజా, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నూతన డీటీవోగా బాధ్యతలు చేపట్టిన మానసకు ఘన సన్మానం

వనపర్తి ప్రతినిధి ఫిబ్రవరి 17 ప్రభాతవార్త: వనపర్తి జిల్లా ట్రాన్స్‌పోర్టు అధి కారిగా పనిచేసిన అవినాష్ నాయక్, పెబ్బేరు ఎంవీఐ సతీష్‌లను ఇటీవల ప్రభుత్వం బదిలీ చేసింది. ఇది వరకు డీటీవోగా పనిచేసిన అవినాష్ నాయక్ హైదరాబాద్ నార్త్ జోన్ తిరుమలగిరి ఎంవీఐగా బదిలీ కాగా, పెబ్బెరు ఎంవీఐ సతీష్ నల్గొండ చెక్‌పోస్టుకు బదిలీ అయ్యారు. హైదరాబాద్ నుండి బదిలీపై వచ్చిన మానస వనపర్తి డీటీవోగా శనివారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా లారీ అసోసియేషన్ ఆధ్వర్యంలో బదిలీపై వెళ్తున్న అవినాష్‌నాయక్, సతీష్,నూతనంగా బాధ్యతలు చేపట్టిన మానస లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా లారీ అసోసియేషన్ అధ్యక్షులు చిన్న భీమయ్య నాయుడు, ప్రధాన కార్యదర్శి అక్బర్, సంఘం సభ్యులు నాయకులు అనుశివ, శ్రీరాములు, సజ్జు సురేశ్, వెంకటయ్య, నాగయ్య, మల్‌రెడ్డి, సలీమ్, షాలి, తదితరులు ఉన్నారు.

పెయింటింగ్‌లో రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థిని

చిన్నచింతకుంట,ఫిబ్రవరి 17 ప్రభాతవార్త: సైన్స్ దినోత్సవ సంబరాలలో భాగంగా నిర్వహించిన పెయింటింగ్ పోటీలలో చిన్నచింతకుంట జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని ఎస్. దివ్య జిల్లా స్థాయిలో రెండవ బహుమతిని గెలుచుకు న్నారు. పాఠశాల విద్యార్థిని దివ్య ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైనందున జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కళ్యాణి, ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు.

డీఎస్పీని కలిసిన పోలీస్ స్టేషన్ల ఎస్‌హెచ్‌ఓలు

నారాయణపేట ప్రతినిధి,ఫిబ్రవరి 17 ప్రభాతవార్త: నారాయణపేట సబ్ డివి జనల్ పోలీస్ అధికారిగా బాధ్యతలు తీసుకున్న ఎన్. లింగయ్యని జిల్లా పోలీస్ అధికారులు డీఎస్పీ కార్యాల యంలో పూలమొక్కలు అందించి మర్యాదపూర్వకంగా కలిసిశుభాకాంక్ష లు తెలిపారు. నారాయణపేట సర్కిల్ అధికారులు సిఐ భగవంతరెడ్డి, ఎస్సైలు వెంకటేశ్వర్లు, వసంత, కృష్ణదేవ్, మరికల్ సర్కిల్ అధికారులు సిఐ రాజేందర్‌రెడ్డి, ఎస్సైలు మురళి, రమేష్, కుర్మయ్య, మక్తల్ సిఐచంద్రశేఖర్, భాగ్యలక్ష్మిరెడ్డి, నవీద్, మల్లేష్, కలిసారు.

మారుమ్రోగిన మల్లప్ప శరణుఘోష

చిన్నచింతకుంట,ఫిబ్రవరి 17 ప్రభాత వార్త: ఉమ్మడి మండల పరిధిలోని అప్పంపల్లి గ్రామంలో శ్రీ అచలేశ్వర స్వామి దేవాలయంలో ద్వాదశ జ్యోతి ర్లింగ మహాపడిపూజ అత్యంత వైభ వంగా భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అర్చకులు జంగం వీరేశంస్వామి, జంగం శ్రవణ్‌కుమార్ స్వామి ఆధ్వ ర్యంలో మహా పడిపూజను జరిపించారు. పూజలో భాగంగా మహా గణపతి పూజ, కలశారాధన, శ్రీశైల మల్లికార్జున స్వామి స్వరూప పార్థివలింగ అర్చన పూజ మహోత్సవాన్నినిర్వహించడం జరిగింది. ఈజ్యోతిర్లింగ మహా పడి పూజ వివిధ గ్రామాల శివస్వాములు భక్తి కీర్తనలతో గ్రామ శరణు ఘోషతో మారుమోగింది. ఈ మహాపడిపూజలో భక్తులుఅధిక సంఖ్యలో పాల్గొన్నారు.

శివ స్వాములకు అన్న ప్రసాద వితరణ

కొత్తకోట,ఫిబ్రవరి17,ప్రభాతవార్త: కొత్తకోట మండలం కనిమెట్ట గ్రామంలోని శ్రీ కలియుగ వైకుంఠ హరిహర అయ్యప్ప క్షేత్రంలో ఉన్న శివ స్వాములకు శనివారం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి సూచన మేరకు ఎంపీపీ గుంత మౌనిక మల్లేష్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ముందుగా పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సుకేశ్ నివిశ్వేశ్వర్,కౌన్సిలర్ సంధ్య రవీందర్ రెడ్డి,ఆర్యవైశ్య సంఘం మండల మహిళా అధ్యక్షులు కొండ స్వప్న,వైస్ ఎంపీపీ వడ్డే శ్రీనివా సులు,మాజీ మార్కెట్ చైర్మన్ భీమ్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ సంజీవులు సింగిల్ విండో డైరెక్టర్ గుంత సురేష్,మాజీ వైస్ ఎంపీపీ వాకిటి బాలరాజు, గ్రామ అధ్యక్షులు కోటేశ్వర్ రెడ్డి,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు దూత మన్నెకొండనాయకులు కృపాకర్‌రెడ్డి,శ్రీనివాసరెడ్డి,కావలి రమేష్ స్వామి, సీఎంమన్నెకొంగ,జమ్ములన్న శివ చారి,నాగేశ్వర్ రెడ్డి,గాదం మన్నెంకొండ, రమణజి,మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు

మహబూబ్‌నగర్ బ్యూరో,ఫిబ్రవరి 17 ప్రభాతవార్త: ఒక్కడిగా తెలంగాణ ఉద్యమం ప్రారంభించిన కెసిఆర్ అందరిని ఒక్క తాటిపైకి తీసుకువచ్చి కేంద్రంపై ఒత్తిడి పెంచి తెలంగాణ రాష్ట్రము సాధించారని, పదేండ్ల పాల నలో అన్ని వర్గాల సంక్షేమానికి, పదేండ్ల పాలనలో అన్ని వర్గాల సంక్షే మానికి ప్రాధాన్యత ఇచ్చారని బిఆర్ఎస్ నాయకలు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజా సంక్షేమం గాలికి వదిల ేసిందని ఆరోపించారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదినం సందర్భంగా రెడ్‌క్రాస్ అనాథ ఆశ్రమంలో పార్టీ నాయకులు కేక్ కట్ చేశారు. అనంతరం పిల్లలకు పప్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఛైర్మన్ కె.నర్సింలు, మాజీ గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ రాజేశ్వర్‌గౌడ్, డిసిసిబి ఛైర్మన్ కె.వెంకటయ్య,ముడా డైరెక్టర్ ఆంజనే యులు, బిఆర్ఎస్ కెవి జిల్లా అధ్యక్షులు కృష్ణమోహన్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు శివరాజ్, కార్యదర్శి వినోద్, మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ గణేష్, మార్కెట్ కమిటి మాజీ వైస్ ఛైర్మన్ గిరిధర్‌రెడ్డి, కౌన్సి లర్‌లు అనంతరెడ్డి,రాములక్ష్మణ్,సీనియర్ లీడర్స్ నవకాంత్, శ్రీనివా స్‌రెడ్డి, రామకృష్ణ, బాబుల్‌రెడ్డి, రవిందర్‌రెడ్డి, సతీష్, పరమేష్, జావేద్, నయీమ్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

మూసాపేట,ఫిబ్రవరి 17 ప్రభాతవార్త: మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. మూసాపేట మండల పరిధిలోని సంకలమద్ది కస్తూర్భా ఉన్నత పాఠశాలలో జడ్పీటిసి ఇంద్రయ్యసాగర్, మండల బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మినరసింహ యాదవ్ ఆధ్వర్యంలో విద్యార్థినిల సమక్షంలో కేక్ కటచేసి ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. అనంతరం విద్యార్థినిలకు పండ్లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా జడ్పీటిసి ఇంద్రయ్య సాగర్ మాట్లాడుతూ తెలం గాణ జాతిపిత రాదు అనుకున్న తెలంగాణను సాధించిపెట్టి తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చిన గొప్ప నాయకుడు తెలంగాణ తొలి ముఖ్య మంత్రి తెలంగాణ జాతిపిత కెసిఆర్ అని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ 70వ జన్మదినాన్ని పురస్కరించుకొని మండలంలో అన్ని గ్రామా లలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నామని ఇలాంటి గొప్ప నాయకుడు నిండు నూరేళ్లు జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా మని తెలిపారు.గత పది సంవత్సరాల్లో దేశంలోని తెలంగాణను అన్ని రంగాల్లో మొదటిస్థానంలో నిలిపారని తెలిపారు.అనంతరం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మి నరసింహ యాదవ్ మాట్లాడుతూ బిఆర్ ఎస్ పార్టీ అధినేత కారణజన్ముడు కెసిఆర్ అని అలాంటి గొప్పనాయకుడి జన్మదిన వేడుకలు నేడు కస్తూర్భా విద్యార్థులతో జరుపుకోవడం చాలా సంతోషకరమైన విషయమని తెలిపారు.కెసిఆర్ అనే వ్యక్తి లేకపోతే తెలం గాణ వచ్చేది కాదని ఇలాంటి గొప్ప నాయకుడు కలకాలం నిండు నూరేళ్లు బ్రతకాలని కోరుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటిసి ఇంద్రయ్యసాగర్,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు లక్ష్మి నరసింహ యాదవ్,మండల సింగిల్ విండో అధ్యక్షుడు బండ వెంకటేశ్వర్‌రెడ్డి, గుపని కొండయ్య, ఎండిజమీర్, బోయిని చంద్రశేఖర్, స్వరూప, అనిల్‌రెడ్డి, రవిందర్‌గౌడ్, రామకృష్ణారెడ్డి,రాజు,భీమన్న, రవి, ఆంజనేయులు, దాసరి వెంకటేష్, నరసింహులు, ఎండి అర్షద్ పాల్గొన్నారు.

కల్వకుర్తి, ఫిబ్రవరి 17,ప్రభాతవార్త: ఉద్యమ నాయకుడు, రైతు బాంధ వుడు, కారణ జన్ముడు, రైతు పక్షపాతి, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా అమరణ నిరాహార దీక్ష చేసి ఢిల్లీ పీఠాన్ని కదిలించి మాజీ సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారని మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర రైతు బాంధవుడు, బంగారు తెలంగాణ కోసం పోరాడుతున్న అవిశ్రాంత శ్రామి కుడు మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను కల్వకుర్తి పట్టణంలోని పాలమూరు చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. పాలమూరు చౌరస్తాలో ఏర్పాటు చేసిన కేకును మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం బీఆర్ఎస్ నాయ కులతో కలిసి కేక్ కట్ చేసి సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం మాట్లాడుతూ మాజీ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు రాష్ట్ర అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకా లను ప్రవేశ పెట్టి రైతు, ప్రజల అభివృద్ధి కోసం కృషి చేశారని ఆయన పేర్కొన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టారని, వృద్ధులకు, వికలాంగులకు, వితంతవులకు, ఒంటరి మహిళలకు పెన్షన్ అందిస్తూ మూడు పూటల భోజనాన్ని అంది ంచి పెద్ద కొడుకులా నిలిచారన్నారు. షాదిముబారక్, కళ్యాణలక్ష్మి పథకా లను ప్రవేశ పెట్టి పేదింటి ఆడపిల్లలు కలిగిన తల్లిదండ్రులకు బాసటగా నిలిచి ఆడపిల్లలకు మేనమామ కానుకగా రూ.1లక్ష అందించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ షాహేద్, బీఆర్ఎస్ నాయకులు విజయ్‌గౌడ్, సూర్యప్రకాష్‌రావు, బోజిరెడ్డి, సైదులుగౌడ్, మనోహర్‌రెడ్డి, మధు, తాహేర్‌అలీ, జంగయ్య, విజయ్‌భాస్కర్, వహీద్, కిశోర్ తదితరులు ఉన్నారు.

భూత్పూర్,ఫిబ్రవరి 17,ప్రభాతవార్త: తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయక చావుకు సిద్ధమై తెగించి కొట్లాడి తెచ్చిన తెలంగాణ సాధకుడు,పోరాట వీరుడు తెలంగాణ రాష్ట్ర మాజీ సీఎం కల్వ కుంట్ల చంద్రశేఖరావ్ (కేసీఆర్) 70వ జన్మదిన వేడుకల్ని బీఆర్ఎస్ శ్రేడులు,నాయకులు,కార్యకర్తలు శనివారం భూత్పూర్ పట్టణ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.భూత్పూర్ చౌరస్తాలో నాయకులు,కార్యకర్తలు కలిసి కేక్ కట్ చేసి పరస్పరం స్వీట్లు పంచిపెట్టుకున్నారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ మాట్లాడుతూ నీళ్లు,నిధులు, ఉద్యోగాల కోసం తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చేందుకు తెలంగాణ రాష్ట్ర సమితి(టీఆర్ఎస్)పేరిట ఉద్యమపార్టీనేర్పాటు చేసి పద్నేళ్ల సుధీర్ఘ పోరాటం సల్పి,చివరకు 2014 జూన్ 2న తెలంగాణను సాధించిన పోరాట యోధుడు కేసీఆర్ తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చారని అన్నారు. కేసీఆర్‌లాంటి నాయకుడు తెలంగాణలో ఉండడం తెలంగాణ ప్రజలు చేసుకున్న అదృష్టంగా భావించాలన్నారు.అనంతరం మండల ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులుసత్తూర్‌నారాయణగౌడ్,తూముశ్రీనివాస్‌రెడ్డి,బోరింగ్ నర్సిం హులు,గడ్డం రాములు,గడ్డం ప్రేమ్.సత్తూర్ అశోక్‌గౌడ్,సత్తూర్ సురేష్ గౌడ్, పులగుర్ల మల్లేష్,గొడుగు వెంకటరాజు,మొహ్మద్ ఆహ్మద్,ఎండి యాసిన్,సత్తూర్ రాకేష్‌గౌడ్,సత్తూర్ వెంకటేష్‌గౌడ్,వడ్ల బ్రహ్మయ్య, బజారుపరుశురాం,మునిస్వామి,భీమస్వామి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

అమరచింత ఫిబ్రవరి17 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలు శనివారం అమర చింత మున్సిపలన కేంద్రంలోని టిఆర్ఎసన పార్టీ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి కల్వకుండ్ల చంద్రశేఖర్ రావు జన్మదినం సందర్భంగా మాజీ జెడ్పిటిసి, రాజేందర్ సింగ్, మున్సిపల్ చైర్ పర్సన్ మంగమ్మ నాగ భూషణంగౌడన కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధకులు కల్వకుంట్ల చంద్ర శేఖర్ రావు తెలంగాణ రాష్ట్రం కోసం అనేక రూపాలలో ఉద్యమాలు చేసి తెలంగాణ రాష్ట్రం కోసం అమరణ నిరాహార దీక్ష చేపట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని వారన్నారు. తెలంగాణ రాష్ట్రముఖ్యమంత్రిగా పదేళ్ల రాష్ట్రాన్ని పాలించి రాష్ట్రాన్ని సుభిక్షం చేశారని వారన్నారు. మాజీ ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు తెలంగాణ రాష్ట్రంలో అనేక సంక్షేమాలు అమలు చేసి దేశంలో నెంబర్ వన్‌గా నిలిచారని వారు గుర్తు చేశారు. టిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేయకుండా ప్రజలకు సంక్షేమ పథకాల అమలు చేయా లని వారు డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో అమరచింత పట్టణ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అక్కల నరసింహులు గౌడ్, ఆత్మకూర్ మార్కె ట్ మాజీ చైర్మన్ ఎస్ఏ రాజు, టిఆర్ఎస్ పార్టీ పట్టణ కార్యదర్శి చిన్న బాల్‌రాజు,రాజేందర్, కమలాకర్‌గౌడ్, జింకరవి, కౌన్సిలర్లు రాజకుమార్, సింధుజ, టిఆర్ఎస్ నాయకులు తాటికొండ రమేశ్, షంషీర్ పాల్గొన్నారు.

కొత్తకోట,ఫిబ్రవరి 17,ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర సాధకుడు ఉద్యమ నేత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ 70వ జన్మదినం సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు కొత్తకోట చౌరస్తాలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుక లు అంగనంగ వైభవంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ గుండ్రాతి వామన్ గౌడ్,మున్సిపల్ చైర్ పర్సన్ పొగాకు సుకేశిని విశ్వేశ్వర్,ఎంపీపీ గుంత మౌనిక,సీడీసీ చైర్మన్ చెన్నకేషవ రెడ్డి,ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి గాడిల ప్రశాంత్,సిడిసి చైర్మన్ బీసం చెన్నకే శవరెడ్డి,పట్టణ అధ్యక్షుడు బాబు రెడ్డి,మదనాపురం మార్కెట్ మాజీ చైర్మన్ భీమ్ రెడ్డి,కౌన్సిలర్ సంధ్య రవీందర్ రెడ్డి,ఖజమైనోద్దీన్,నాగన్న సాగర్,తిరుపతి,అయ్యన్న ,టిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు పసు వుల నెహ్రూ,వైస్ ఎంపీపీ వడ్డే శ్రీను,హోటల్ రాజు, శ్రీనుజి, సుభాష్,వినోద్,మదనాపురం మాజీ డైరెక్టర్ భాగ్యలక్ష్మి,ఎల్ఐసి కృష్ణయ్య గౌడ్,విష్ణు,ఎల్లప్ప,గణేష్,లక్ష్మణ్ నాయక్,భాస్కర్,వహీద్,బాబా,హన్మంత్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

వనపర్తిటౌన్,ఫిబ్రవరి 17,ప్రభాతవార్త: వనపర్తి పట్టణంలో కేసిఆర్ 70 వ జన్మదిన ఘనంగా జరిగాయి వనపర్తి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు రోగులకు పండ్లు,బ్రెడ్లు పంపిణీ చేశారు.అనంతరం వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు రైతులతో కేసీఆర్ కి,నిండు నూరేళ్లు వర్ధిల్లాలని రైతులతో కేక్ కట్ చేయించారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణను సాధించిన తర్వాత బీడు భూములగా ఉన్న పొలాలను సస్యశ్యామలం చేసి,వలస జీవులమైన మాకు,ప్రాజెక్టుల ద్వారా నీరు తీసుకువచ్చి,మమ్ములను రారా జులుగా చేసిన ఘనత కేసీఆర్,దేనని కన్నీళ్లతో పొగిడారు.ఈ కార్య క్రమం లో మాజీ మార్కెట్ కమిటీ,చైర్మన్ టిఆర్ఎస్ పార్టీ పట్టణ పార్టీ అధ్యక్షులు పలుస రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలను,వనపర్తి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మరియు వనపర్తి మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీ గట్టు యాదవ్,జిల్లా పార్టీ అధికార ప్రతినిధి,మున్సిపల్ వైస్ చైర్మన్ వాకి టి శ్రీధర్,గ్రంథాలయం సంస్థ మాజీ అధ్యక్షులు బి.లక్ష్మయ్య టిఆర్ఎస్ పార్టీ రాజకీయ శిక్షణ శిబిరాల కమిటీ సభ్యులు కోళ్ల వెంకటేష్, తో పాటు,టిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి గంధం పరం జ్యోతి,మున్సి పల్ కౌన్సి లర్లుకంచ రవి,బండారు కృష్ణ,మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ఇమ్రాన్,యువజనఅధ్యక్షులు సూర్యవంశంగిరి, విద్యార్థి నాయ కులు హేమంత్ ముదిరాజ్,గంగా ప్రసాద్ ముదిరాజ్,వనపర్తి పట్టణ టిఆర్ఎస్ముఖ్య నాయకులు సర్దార్ ఖాన్,నీల స్వామి ఉంగ్లం తిరుమల్, డి.శేఖర్,జానంపేట శ్రీను,స్టార్‌రహీం,ఎల్ఐసి కృష్ణ, డి.ధానేలు,రైతు నాయకుడు దేవర్ల నరసింహ,టిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి ఆవుల రమేష్ మైనార్టీ అధ్యక్షులు బోయెజ్,సయ్యద్ జమీల్,టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉద్యమకారులు అభి మానులు రైతులు అందరూ పాల్గొని కేసీఆర్ జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు.

మద్దకల్ ఫిబ్రవరి17 ప్రభాతవార్త: మద్దకల్ మండల కేంద్రంలోని పిఎసిఎస్ కార్యాలయంలో పిఎసిఎస్ అధ్యక్షులు ఎస్.తిమ్మారెడ్డి ఆధ్వ ర్యంలో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రదాత మాజీ ముఖ్యమంత్రి వర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు70వజన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహిం చిన పిఎసిఎస్ అధ్యక్షులు, వైస్ ప్రెసిడెంట్ కె.విష్ణు మద్దకల్ మండల బిఆర్ఎస్ అధ్యక్షులుఎలుక వెంకటన్న,పిఎసిఎస్ డైరెక్టర్స్ బిఆర్ఎస్ నాయకులుపాల్గొనడం జరిగింది.కేక్‌కటచేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

పానగల్,ఫిబ్రవరి 17,ప్రభాతవార్త: పానుగల్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 70 వ జన్మదిన వేడుకలను శనివారం పానగల్ మండల కేంద్రంలో మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరుపు కున్నారు. కేక్ కట్ చేసి పుట్టిన రోజు వేడుకలను జరుపుకున్నారు. ప్రాథ మిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు బ్రెడ్లు,పండ్లను పంపిణి చేశారు. అలాగే కస్తుర్భా గాంధీ పాఠశాలలో విద్యార్థినిలకు పండ్లను పంపిణిచేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు చంద్రశేఖర్ నాయక్,జిల్లా ఎంపీటీసీల ఫోరం సుబ్బయ్య యాదవ్, ఎంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షుడు గంధం లక్ష్మయ్య,మండల బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు తిరుపతయ్య నాయుడు,మాజీ రైతు బంధు మండల కో ఆర్డినేటర్ వెంకటయ్య నాయుడు,మండల కో ఆప్షన్ సభ్యులు అలీమ్, సింగిల్ విండో డైరెక్టర్ ప్యాట బాలరాజు,మాజీ సర్పంచులు సింగిరెడ్డి గోపాల్ రెడ్డి,చంద్రు డైరెక్టర్ ప్యాట బాలరాజు,మాజీ సర్పంచులు సింగి రెడ్డి గోపాల్ రెడ్డి,చంద్రు నాయక్,నాగేశ్వర్ నాయుడు,చిక్కేపల్లి నరసిం హ,బాల స్వామి,మేస్త్రి రాములు,తిరుపతి యాదవ్,నాయకులు రాంచం దర్ రావు,ధర్నా రెడ్డి,భాస్కర్ రెడ్డి,పాపయ్య,కురుమూర్తి,నిరంజన్ రెడ్డి,ప్రవీణ్‌రెడ్డి,గోప్లాపూర్ ఆంజనేయులు,ఆది హనుమంతు,కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

కెటిదొడ్డి,ఫిబ్రవరి 17 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు జన్మదినం సందర్భంగా కెటిదొడ్డి మండల కేంద్రంలో పార్టీ కార్యాలయంలో కెటిదొడ్డి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఆర్. ఉరుకుందు ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఉరుకుందు మాట్లాడుతూ కెసిఆర్ ఆయురారోగ్యంతో ఉండాలని ఆ దేవున్ని ప్రార్థించారు. ప్రపంచంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దిన ఘనత కెసిఆర్ అని తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన ఘనత కెసిఆర్ లాంటి నాయకుడు అన్నారు. కార్యక్రమంలో కెటిదొడ్డి రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు, కెటిదొడ్డి ఎంపిటిసి భీమయ్య, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, బిఆర్ఎస్, సీనియర్ నాయకులు గంగన్‌పల్లి చక్రధర్‌రావు, యుగంధర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

కోయిల్‌కొండ,ఫిబ్రవరి17 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్య మంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలను శనివారం మండల కేంద్రమైన కోయిల్‌కొండలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బి. కృష్ణ నేతృత్వంలో కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చి మండల కేంద్రంలోని సివిల్ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా పార్టీ అధ్యక్షుడు బి. కృష్ణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరిచిన ఘనత కేవలం ఒక్క కెసిఆర్‌కు మాత్రమే దక్కుతుందన్నారు. తెలంగాణలో చరిత్రలో

కేక్ కట్ చేసి సంబురాలు నిర్వహించుకుంటున్న దృశ్యం

మాజీ సీఎం కెసిఆర్ జన్మదిన వేడుకలు నిర్వహ